


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 353 | కర్నూలు | శనివారం జనవరి 24 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# అన్నివర్గాలకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి

**ప్రైవేట్ వ్యక్తుల జోలికి వెళ్లకుండా చూడాలి**

**చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి**

**రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి**


**ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి**

**బ్యాంకర్ల స్థాయి మీటింగ్‌లో కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి**

**రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు**










అమరావతి,జనవరి23 (శ్రీచక్ర) : రుణాల రీషెడ్యూల్‌తో రూ.1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈలు, వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి పోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశర చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని..అప్పుడే అన్నిరంగాల్లో వారు ఎదుగుతారని చెప్పుకొచ్చారు. వారికోసం ప్రభుత్వం చేయాల్సింది చేస్తోందని.. బ్యాంకర్ల వైపు నుంచీ సహకారం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని.. పేద, ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని సూచించారు. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. బ్యాంకులతో సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వివరించారు.

# నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

**ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య**

న్యూఢిల్లీ,జనవరి23(శ్రీచక్ర) : స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన



ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీవ సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు. ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల డ సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# నారాలోకేశ్ జన్మదినోత్సవం

**శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు తదితరులు**

అమరావతి,జనవరి23(శ్రీచక్ర) : ఏపీ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయన బర్త్‌డే విషెస్ తెలిపారు. మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సంధ్యారాణి, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, డీఎస్‌బీవీ స్వామి, నారాయణ, పయ్యావుల కేశవ్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు లోకేశ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. విద్యా రంగంలో ఆయన విప్లవాత్మకమార్పులు



తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# అమరావతిలో గణతంత్ర వేడుకలు

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ**

అమరావతి,జనవరి23(శ్రీచక్ర) ఈనెల 26న రాజధాని అమరావతిలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. తొలిసారిగా అమరావతిలో గణతంత్ర వేడుకలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. సీడ్ యాక్సిస్ రోడ్డు సమీపంలో మంత్రుల బంగ్లాల ఎదురుగా వేడుకలు జరనున్నాయని, 22 ఎకరాల్లో పెరేడ్ గ్రౌండ్, వీవీఐపీ, వీఐపీ పార్కింగ్ కు 15 ఎకరాలు,పబ్లిక్ పార్కింగ్ కు 25 ఎకరాలు కేటాయించినట్లు మంత్రి చెప్పారు. అమరావతి రైతులకు ప్రత్యేకంగా వీఐపీ గ్యాలరీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వేడుకలకు హాజరుకావలసిందిగా అధికారులు రైతులకు ఆహ్వానపత్రికలు పంపడం జరుగుతుం దన్నారు. వేడుకలకు మొత్తం 13 వేల మంది హాజరవుతారని భావిస్తున్నామని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. వేడుకలకు హాజరయ్యే వీఐపీలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



# జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

**33 ప్రశ్నలతో వివరాల సేకరణ**

**గెజిట్ విడుదల చేసిన సర్కార్**




న్యూఢిల్లీ,జనవరి23(శ్రీచక్ర) :దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం

**ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం**

**వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల**



ఒంగోలు,జనవరి23(శ్రీచక్ర) నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ ?. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించా మన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు.

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

గుంటూరు,జనవరి23(శ్రీచక్ర) తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం కృషి చేసిన వారిని కొనియాడారు.రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు.



శ్రీచక్ర
శనివారం జనవరి 24 2026

# సంపాదకీయం

## మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు

మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటను అందెశ్రీ ఏ టైంలో పాడాడో కానీ. ఆర్థిక సంబంధాలతో ముడిపడి ఉన్న సమాజంలో మానవత్వం మంట కలుస్తోంది. ఆస్తి కోసమో, పడక సుఖం కోసమో క్షణికావేశంలో చంపేస్తున్నారు.. తెల్లారిలేస్తే భర్తను చంపిన భార్య, భార్యను చంపిన భర్త, ఆస్తి కోసం తండ్రి అంత్యక్రియలను నిలిపివేశాడు కుమారుడు ఇవే కనిపిస్తున్నాయి. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించి ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య.. ప్రియురాలితో కలిసి జీవించేందుకు భార్య ప్రాణాలు తీసిన భర్త! ఇటీవలికాలంలో తరచుగా కనిపిస్తున్న వార్తలివి!! భర్త ఎల్లప్పుడూ తిడతాడనో.. భార్య సాధిస్తోందనో.. కారణాలేవైనాగానీ ఇతరుల పట్ల ఆకర్షితులవుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. వివాహేతర బంధాలు కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి! నిండు సంసారాల్లో నిప్పులు పోస్తున్నాయి!! బంధుమిత్రుల ఆశీస్సులతో అల్లుకున్న పవిత్ర బంధం క్షణిక సుఖాల ప్రకంపనలతో కుప్పకూలుతోంది. వలచినవారి కోసం కట్టుకున్నవారే కాలయములుగా మారడం.. జీవిత భాగస్వామిని అత్యంత క్రూరంగా చంపి.. శవాన్ని ముక్కలు చేయడం, తగలబెట్టేయడం, రాళ్లు కట్టి జలసమాధి చేయడం ఆందోళన కలిగిస్తోంది. కడకంటా ఒకరికొకరు తోడుండాల్సిన దంపతులు.. తాత్కాలిక ఆకర్షణలకు లోనై ప్రాణాలు తీసే స్థాయికి దిగజారడం సామాజిక విలువల పతనానికి అద్దం పడుతోంది. వివాహేతర సంబంధాల కారణంగా ఒళ్లు గగుర్పొడిచే ఇలాంటి అత్యంత క్రూరమైన హత్యలు గత ఏడాది కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 705 నమోదయ్యాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. తెలుగు గడ్డపై రోజుకో చోట నమోదవుతున్న ఈ తరహా దారుణహత్యలు, అక్రమ సంబంధాల నేపథ్యంలో జరుగుతున్న ఘోరాలు సమాజానికి ఒక హెచ్చరికను పంపిస్తున్నాయి. గతంలో భార్యాభర్తల మధ్య గొడవలు వస్తే.. పెద్దలు కూర్చుని పరిష్కరించేవారు. దంపతులు కూడా పెద్దలు చెప్తే విని.. ఓర్పు, సహనంతో వ్యవహరించేవారు. కానీ, ఇటీవలికాలంలో ఓర్పు, సహనం తగ్గి 'ఈగో' మరింత పెరగడం.. భాగస్వామితో గొడవైనప్పుడు సోషల్ మీడియా ద్వారానో, ఇంటి చుట్టుపక్కలో పరిచయమైన పరాయి వ్యక్తుల సాన్నిహిత్యానికి ఆకర్షితులు కావడం పెరుగుతోంది. ఆ తాత్కాలిక వ్యామోహాలు చివరకు హత్యలకు సైతం దారితీస్తున్నాయి. గడిచిన ఐదేళ్ల కాలంలో (2021 నుంచి 2025 నడుమ) ఈ తరహాలో 2,725 హత్యలు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నమోదైన మొత్తం హత్య కేసుల్లో 20 నుంచి 25? మేర ఈ తరహావే ఉంటున్నాయి. టీవీలు, ఓటీటీలు, సోషల్ మీడియా.. ఇవేవీ లేని కాలంలో భార్యాభర్తల మధ్యే కాదు, కుటుంబంలో అందరి మధ్య అనుబంధాలు, ఆత్మీయతలు ఉండేవి! ఇంటి హాల్లోకి టీవీలు, వాటికి కేబుల్ కనెక్షన్లు వచ్చాక.. ఒకరితో మరొకరు మాట్లాడుకోవడం తగ్గింది. ఆ టీవీలతోపాటు ఫోన్లు సైతం బెడ్‌రూమ్‌లోకీ చొచ్చుకొచ్చాక.. జీవితాల్లోకి సోషల్ మీడియా భూతం ప్రవేశించాక.. ఎవరి లోకం వారిదే అన్నట్టుగా తయారైంది. భార్యాభర్తలు ఒకే మంచం మీద ఉన్నా.. ఇద్దరూ తమ ఫోన్లలో మునిగిపోతున్నారు. మనసు విప్పి మాట్లాడుకునే సమయం లేకపోవడం వల్ల బయటి వ్యక్తుల 'హాయ్'లు, 'గుడ్ మార్నింగ్'లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో వచ్చే లైక్‌లు, కామెంట్‌లు నిజమైన ప్రేమ అని భ్రమపడుతున్నారు. ఆ మాయలో పడి నూరేళ్ల బంధాన్ని కాలరాస్తున్నారు. 60 శాతం వివాహేతర సంబంధాలకు కారణం స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియానే అని తేలుతోంది!సినిమాలు, వెబ్ సిరీ?సలలో విచ్చలవిడి లైంగిక సంబంధాలను ఒక గొప్ప జీవనశైలిగా చూపడం, నేరం చేసి ఎలా తప్పించుకోవాలో విశదీకరించడం బలహీన మనస్తత్వం గలవారిని ప్రభావితం చేస్తోంది. హత్యలను గ్లామరైజ్ చేయడం వల్ల.. తప్పు చేసినా దొరకకుండా ఉండొచ్చనే భ్రమలో చాలా మంది నేరాలకు పాల్పడుతున్నారు. జీవిత భాగస్వామి నచ్చకపోతే.. వేరొకరితో బంధమే కావాలని బలంగా అనిపిస్తే.. విడాకులు తీసుకోవచ్చు. ఒకప్పుడు విడాకులు తీసుకున్నవారిని చిన్నచూపు చూసేవారుగానీ.. ఇటీవలికాలంలో అది అసలు పెద్ద విషయమే కాదన్నట్టుగా పరిస్థితి మారింది. అయినా, ఆ ప్రత్యామ్నాయాన్ని చాలా మంది ఎంచుకోవట్లేదు. వెబ్‌సిరీ?సల్లోనో, సినిమాల్లోనో, యూట్యూబ్‌లోనో చూసి హత్యలకు పాల్పడుతున్నారు. అద్భుతమైన టెక్నాలజీ అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో హత్య చేసి తప్పించుకోవడం దాదాపు అసాధ్యమనే విషయం కూడా వారికి అర్థం కానంత మత్తులో కూరుకుపోవడమే ఈ హత్యలకు కారణం. గతంలో ఈ తరహా హత్యలు క్షణికావేశంలో జరిగేవి. కానీ, ఇప్పుడు రోజుల తరబడి ప్రణాళికలు రచించి.. సుపారీ సైతం ఇచ్చి కిరాయి హంతకులతో చంపిస్తున్న ఘటనలు 40? పెరిగాయి! గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే.. పట్టణ ప్రాంతాల్లో ఈ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. హత్యలే కాదు.. తమ వివాహేతర సంబంధం గురించి జీవితభాగస్వామికి/ఇతరులకు తెలిసిపోయిందన్న అనుమానంతో/అవమానంతో, భాగస్వామి చేతిలో మోసపోయామన్న బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నవారూ ఉన్నారు.

# మహిళల భద్రతకు పటిష్ట చర్యలు
# కర్నూలు 4 వ పట్టణ సీఐ విక్రమ్ సింహ







కర్నూలు, జనవరి 23 (శ్రీచక్ర): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహ , ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా డ్రగ్స్ అవగాహన కార్యక్రమము నిర్వహించారు. జీఎంఎస్కేలు మరియు ఈగల్ బృందంతో కలిసి కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లుకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ 1972కి సమాచారమివ్వాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల వచ్చే నష్టాలు వాటి నుంచి ఏ విధంగా బయటపడాలి అనే కరపత్రములతో విద్యార్థులకు "హాజీఎ ఔనీ ఎనీ ఆతీబీణబ" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇజీణశ్రీవ సిబ్బంది, సచివాలయం మహిళా పోలీసులు కర్నూల్ 4 పట్టణ సిబ్బంది స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు, జనవరి 23 (శ్రీచక్ర): జిల్లాలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణలు కల్పించాలని మరియు నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదేశించారు. శుక్రవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సాంకేతిక విద్య మరియు వివిధ శిక్షణ లకు సంబంధించిన అధికారులతో ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అధికారులతో మాట్లాడుతూ అప్రెంటిస్‌షిప్‌ల కోసం పెద్ద పరిశ్రమలతో ఎంఎ మరియు పాలిటెక్నిక్ కోర్సులను లింక్ చేయండని ఆదేశించారు. స్కిల్ సెంటర్లు , అఓఇూఅలు , స్కిల్ డెవలప్మెంట్ హబ్‌లు , స్పోక్స్ మరియు స్కిల్ కాలేజీలను 100 శాతం వినియోగించుకునే చర్యలు తీసుకోవాలని , నైపుణ్యం పోర్టల్ ద్వారా నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను అంచనాలు వేసుకునే చర్యలు తీసుకోవాలని , ఒఖూాఆఅ, ాఇఇఆంఖ, ఔంఅ సంస్థల ద్వారా స్వల్పకాలిక నైపుణ్య కోర్సుల కోసం నిరుద్యోగులకు అవగాహన కల్పించడం మరియు శిక్షణకు నమోదులు చేయించాలని నైపుణ్యం పై ఉచిత ఆన్‌లైన్ కోర్సులలో అవగాహన కల్పించడం మరియు నమోదు కార్యక్రమాలు చేయవలసిందిగా ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విదేశీ అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌ల గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. కోర్స్ కంప్లీట్ అయిన తర్వాత వెంటనే అప్రెంటిషిప్ కు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని అప్రెంటిషిప్ పూర్తి చేసుకున్న వారు వెంటనే అందుబాటులోకి వచ్చిన మొదటి ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. వీటన్నిటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు , అప్రెంటిస్ అవకాశాలు కల్పించి నిరుద్యోగాన్ని తగ్గించే చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశానికి డిఆర్డిఏపిడి రమణారెడ్డి , ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి , ఏపీఎంఐపీ పిడి సుధాకర్ , ఐటిఐ కాలేజీల కన్వీనర్ నాగరాజు , క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను , స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ , పాలిటెక్నికల్ కాలేజీల కన్వీనర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు,





ఎమ్మిగనూరు, జనవరి,23 (శ్రీ చక్ర): ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి స్వగ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు యువ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే అనాథ పిల్లలు మరియు పేద ప్రజలకోసంభోజనఏర్పాట్లుచేశారు నందవరం మండల కేంద్రంలో నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు, వృద్ధులకు ఉచితంగా చీరలు, దుప్పట్లు, వికలాంగులకు బట్టలు పంపిణీ చేసి లోకేష్ గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా అర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ యువత ఆశల ప్రతీకగా, స్పష్టమైన దూరదృష్టితో, సాంకేతికతను ప్రజాసేవకు అనుసంధానిస్తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న యువ నాయకుడని ప్రశంసించారు. విద్య, ఉపాధి, ఐటీ రంగాల్లో తీసుకుంటున్న సంస్కరణలు భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్, మూడు మండలాలు మరియు పట్టణ టిడిపి కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, పీఏసీఎస్ సభ్యులు, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, గ్రామ ఉ వార్డు నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంత్రాలయం లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

మంత్రాలయం , జనవరి 23,(శ్రీచక్ర) : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర విద్యా , ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు తో ఎంపిటిసి బోయ వెంకటేష్ , టీడీపీ మండల సెక్రటరీ కమ్మసాలి నరసింహ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర కూడలిలో కేక్ కట్ చేసి , ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్ రెడ్డి , హైస్కూలు చైర్మన్ మద్రి నరసింహులు , క్లస్టర్ ఇన్చార్జ్ పవన్ కుమార్ , మాజీ ఎంపిటిసి బావిగడ్డ రాగన్న , డిసి5 ఎల్లెల్సీ చైర్మన్ సూగురు నరసింహ , టీడీపీ నాయకులు మంగలి మల్లికార్జున , మద్రి శివ కుమార్ , డేవిడ్ , రమేష్ , తదితరులు ఉన్నారు.



### జిల్లా న్యాయస్థానాల్లో మౌలిక సమస్యలను పరిష్కరించండి
### జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ బి. కృష్ణమోహన్ కు వినతి

కర్నూలు లీగల్, జనవరి 23 (శ్రీ చక్ర):కర్నూలు జిల్లా న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కారంచాలని కోరుతూ జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ బి. కృష్ణమోహన్ కు కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘము అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం కర్నూల్ ప్రభుత్వ అతిథి గృహంలో జస్టిస్ బి. కృష్ణమోహన్ ను వారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జోగయ్య శర్మ, జాయింట్ సెక్రెటరీ ఎం. బాలసుబ్రమణ్యం, న్యాయవాది దీప తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు



మంత్రాలయం, జనవరి 23 (శ్రీచక్ర) :మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం మండలం లో రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి యువనేత నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి సర్కిల్ నుండి ర్యాలీ గా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం కు చేరుకుని 101 కొబ్బరి కాయలు కొట్టి నారా లోకేష్ ,వారి కుటుంబ సభ్యులు బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కటింగ్ చేసి భారీ ఎత్తున బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పాలకుర్తి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో యువత కోసం ఆలోచన చేసి,మేగా డి యస్ సి, పోలీసులు ఉద్యోగాలు తోపాటు అనేక పరిశ్రమలు తెచ్చిన లీడర్ నారా లోకేష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పన్నాగ వెంకటేశప్ప స్వామి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యల్లారెడ్డి, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, మాధవరం క్రిష్ణా మోహన్ రెడ్డి,విజయ రామిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నీలకంఠ రెడ్డి,వగరూరు అబ్దుల్,యోబు, వట్టేప్ప గారి నరసింహులు,సున్నం రామకృష్ణ,సంకప్ప, హనుమంతు, సాయి కుమార్,లక్ష్మారి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కల్గించవద్దు - సిఐ రామాంజులు



మంత్రాలయం , జనవరి 23,(శ్రీచక్ర):మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కల్గించవద్దని మంత్రాలయం సిఐ రామాంజులు రూం బాయ్స్ హెచ్చరించారు. శుక్రవారం మంత్రాలయం లోని పోలీసు స్టేషన్ లో ప్రవేయిట్ వసతి గృహంలో పని చేసే రూం బాయ్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, రాఘవేంద్ర కూడలి ,ఎంటిఆర్ సర్కిల్ దగ్గర భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా వారి వెంట పడుతూ రూమ్ లు కావాలా అని ఇబ్బందులు పెట్ట కూడదని, అలాగే లాడ్జ్ రూమ్ ల కోసం వచ్చినప్పుడు వారి యొక్క పూర్తి వివరాలు, గుర్తింపు కార్డ్ లు సేకరించుకున్న తర్వాతే రూము లు ఇవ్వాలన్నారు. అదే విధంగా లాడ్జ్ రూములను నిర్ణీత ధరకే ఇవ్వాలని,అధిక ధరలకు ఇవ్వకూడదని, లాడ్జ్ లలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితేలాడ్జ్‌యాజమాన్యం వారే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

## హైస్కూలు కు ప్రింటర్ , జిరాక్స్, స్కానర్ మిషన్లు అందజేత



మంత్రాలయం, జనవరి 23,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు బసప్ప, ఆడిట్ శంకర్ , టీచర్ మాబు, నరసింహ మూర్తి , గురునాథ్ రెడ్డి , వెంకటేష్ లు రూ. 18వేలు విలువ చేసే ప్రింటర్ , జిరాక్స్ మిషన్లు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠోభరావు కు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11న పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని , అందులో భాగంగా మా వంతు పాఠశాల చిన్న సహాయం చేయాలని తోటి మిత్రులు చెప్పడం పాఠశాల కు ప్రింటర్ , జిరాక్స్ స్కానర్ మిషన్లు అందిచడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు , విద్యార్థులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహణ

**జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**





కర్నూలు, జనవరి 23 (శ్రీచక్ర): ఈ నెల 25 వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటర్ల దినోత్సవం నిర్వహణ లో భాగంగా జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం “నా భారతదేశం, నాఓటు” అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతోందన్నారు. జనవరి 25 వ తేదీన కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఓటర్లను, కొత్త ఓటర్లను సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిజ్ఞ చేసిన విధంగా భారతదేశ పౌరులుగా ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను గౌరవిస్తూ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలు శుభ్రంగా ఉంచండి నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు. జనవరి 23 (శ్రీచక్ర): నగర పరిధిలోని స్మశాన వాటికలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా సంబంధిత పారిశుద్ధ్య తనిఖీదారులు ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం 6వ వార్డు గడ్డ వీధిలోని అంఖబ్రస్తాన్ బటౌ స్మశాన వాటికను కమిషనర్ పరిశీలించారు. వచ్చే నెల బడేరాత్ సందర్భంగా స్మశానంలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, నీటివసతికల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు, టిపిఈ స్వాతి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, స్థానిక నాయకులు హకీం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందిచే జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ





కర్నూలు. జనవరి 23 (శ్రీచక్ర): జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఓటరే ప్రజాస్వామ్య శక్తి అని, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు మాత్రమేనన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మంచి సమాజ స్థాపనకు ఓటే కీలకమన్నారు. ఈ క్రింది విధంగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ జిల్లా పోలీస్కార్యాలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరుడినైన నేను ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయిత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతానని మతం, జాతి, ప్రాంతం, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటువేస్తానని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సైలు, సివిల్, ఎఆర్, జిల్లా పోలీసు కార్యాలయ మినిస్టిరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, జనవరి 23 (శ్రీచక్ర): జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తో ఎంఓయూ (ఓనీజ) కుదుర్చుకున్న పరిశ్రమలు అన్నీ కూడా ఫిబ్రవరి మొదటి వారంలో భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసి జెడ్ ఎం ను ఆదేశించారు.. ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తులకి త్వరితగతిన రుణాలు మంజూరు చేసి గ్రౌండింగ్ను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇంచార్జి ఎల్డీఎం ను ఆదేశించారు. పీఎంఈజిపి కింద ఎక్కువ మందికి లబ్ది కలిగేలా దరఖాస్తులను బ్యాంకులకు పంపించి రుణాలు మంజూరు చేయించడంతో పాటు పాడి పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా ఖఓఇఉఖ కింద డైరీ ఫామ్లకు రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారి, ఇంచార్జి ఎల్డీఎం ను ఆదేశించారు.. ×రూ కోటి 34 లక్షల 72 వేల రూపాయల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదంపరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 19 క్లెయిమ్ లకు రూ.కోటి 34 లక్షల 72 వేల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 19 క్లెయిమ్స్ కు రూ. రూ.కోటి 34 లక్షల 72 వేల రూపాయలు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా ఎస్సీ లకు 18 మందికి, ఎస్టీ లో ఒకరికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పరిశ్రమల శాఖ ఇంచార్జి జిఎం జవహర్ బాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్ , ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## ప్రతి ఓటు విలువైనదే

**కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు, జనవరి 23 (శ్రీచక్ర): ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్లో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఒక్క ఓటుతోనే ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపొందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. శుక్రవారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగులచే కమిషనర్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాక బాధ్యత సైతం అని, మతం, కులం, భాష, ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నైతికంగా ఓటు వేయడం ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని తెలిపారు. ఈ ఏడాది “నా భారత్, నా ఓటు” అనే నినాదంతో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకుని, ప్రతి ఎన్నికలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, నాగరాజు, సిబ్బంది షబానా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వసతి గృహాల్లో టాయిలెట్లు మరియు త్రాగునీటి సౌకర్యాల మరమ్మతులకు కావలసిన ఎస్టిమేట్ లు సిద్ధం చేసి పంపండీ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, జనవరి 23 (శ్రీచక్ర): బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, అంబేద్కర్ గురుకులాలు, ఏపీఆర్జీసీ , మరియు మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాలలో అవసరమైన టాయిలెట్, త్రాగు నీటి సౌకర్యాల మరమ్మతులకు సంబంధించిన ఎస్టిమేట్ లను సిద్ధం చేసి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ద్వారా పంపించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖ అధికా రులను ఆదేశించారు. శుక్రవారం వివిధ సంక్షేమ శాఖలకు సంబంధించి వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న ఎస్సీ ఆదర్శ గ్రామాల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశమును క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రతి నెలా 30వ తేదీన మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు ప్రతి వారం హాస్టళ్లను సందర్శించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఏఔఎ నివాస్ యాప్ ద్వారా సంబంధిత తనిఖీలను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.. 10వ తరగతి విద్యార్థులలో తక్కువ మార్కులు వచ్చే (అ మరియు ఆ గ్రేడ్) విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.. అన్ని సంక్షేమ వసతి గృహాలలో ఖచ్చితముగా ఒక నెల లోపు దోమల తెరలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ వివిధ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.. ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం హాస్టళ్లలోని మెనూ భోజనం మరియు టాయిలెట్ల శుభ్రతకు సంబంధించిన ఫోటోలను వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే నెలలో జరగబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్ లోపు పెండింగ్లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయాలని మరియు ఆన్లైన్లో డేటాను అప్డేట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రసున్న, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని రాధిక, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సబీహ పర్వీన్, గిరిజిన సంక్షేమ శాఖ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, పిల్లలకు మెరుగైన సేవలందించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





కర్నూలు , జనవరి 23 (శ్రీచక్ర): అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, పిల్లలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో కర్నూలు డివిజన్ కు సంబంధించిన కోడుమూరు, వెల్దుర్తి, కర్నూలు ప్రాజెక్ట్ లకు సంబంధించిన మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సమావేశంలో సిడిపిఓ లు, సూపర్వైజర్ లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పిల్లలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, అలాగే ఆ పిల్లలు ఇంటి దగ్గర కూడా మంచి పౌష్టికాహారం తీసుకునేలాగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అపుడే పిల్లలు ఆరోగ్యంగా, రక్తహీనత లేకుండా, వయసుకు తగ్గ బరువుతో చురుకు గా ఉంటారని తెలిపారు. పిల్లలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలని, పరిశుభ్రమైన టాయిలెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆకుకూరలను పెంచి, వాటిని పిల్లలకి ఇచ్చే ఆహారంలో వాడాలని సూచించారు. పిల్లల ఎత్తు, బరువు లను పర్యవేక్షిస్తూ, ఖచ్చితత్వం తో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రీ స్కూల్ విద్య లో భాగంగా పిల్లలకు తెలుగు, ఇంగ్లీషు అక్షరాలు,పదాలు, అంకెలు నేర్పించాలని, వారికి కథలు చెప్పి వాటి సారాంశాన్ని వివరించాలని సూచించారు. ఐదు సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మెదడు పూర్తిగా అభివృద్ధి చెంది, జ్ఞాపక శక్తి పెంపొందించుకుంటారని, ఆ వయసులోనే వారికి భాషలను అర్థం చేసుకునే శక్తిని కలిగి ఉంటారని, అందువల్ల ఈ వయసులోనే వారి విద్యకు గట్టి పునాది వేయాలని సూచించారు. ప్రీ స్కూల్ విద్య కు సంబంధించి మంచి వీడియో లను తయారు చేయాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలను నిర్దేశించిన సమయానికి తెరవాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ పిల్లలను స్వంత పిల్లల్లా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. టేక్ హోమ్ రేషన్ తీసుకునేటప్పుడు ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించుకోవాలని, ఎక్స్పైరీ డేట్ దాటినవి తీసుకోరాదని, అలాంటివి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఇవ్వకూడదని కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అంగన్వాడీ ద్వారా అందే సేవలపై గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లిదండ్రుల నుండి మంచి ఫీడ్ బ్యాక్ రావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి విజయ, సిడిపివోలు అనురాధ, విజయ లక్ష్మి, కోఆర్డినేటర్ బాలు, సూపర్వైజర్లు , అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
శనివారం జనవరి 24 2026

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు..., కె జి పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో దుప్పట్లు...,



కోట :జనవరి(23) : కోట మండలం తిన్నెలపూడి గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కొండపాటి.గంగా ప్రసాద్ సహాయ సహకారంతో గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ గారు ఆదేశాల మేరకు జి పి ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.కోట మండల అధ్యక్షులు పలగాటి. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ లోకేష్ బాబు జన్మదిన వేడుకలు తెలుగు రెండు రాష్ట్రాల్లో పండగ వాతావరణం నెలకొంది.రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలులో లోకేష్ బాబు కీలకపాత్ర పోషిస్తున్నారు.పెద్దలు కొండేపాటి.గంగా ప్రసాద్ నాలుగు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారు.కష్టకాలంలో గూడూరు ప్రజలకు ఎల్లప్పుడూ జి పి సార్ అందుబాటులో ఉంటారన్నారు.మన గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ గారు లోకేష్ బాబు చొరవతో గూడూరు నియోజకవర్గం ను అభివృద్ధి పథం లో తీసుకువెళ్తున్నారు.ప్రజల మనిషిగా,పేదలకు ఆపద్బాంధవుడుగా ప్రతి ఒక్కరిలో తన దైన శైలి ముద్ర వేసుకున్నారు.లోకేష్ బాబు రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో,రాష్ట్రాన్ని డెవలప్ చేయడంలో నిరంతరం పరితపిస్తూనే ఉంటారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రి పోలయ్య,యల్లసిరి నాగార్జున,మిజూరు చంద్ర ప్రకాష్,పవన్,కళ్యాణ్,రవి,కె జి పి పౌండేషన్ యూత్ పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో...,కోట పట్టణంలో దోమల నివారణకు చర్యలు చేపట్టిన పంచాయతీ అధికారులు...,



కోట :జనవరి (23): కోట మండలం కోట పంచాయతి పరిధిలో దోమలు బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని దోమలు నివారణ చర్యలు చేపట్టాలని గురువారం స్వర్ణసాగరం దినపత్రిక పత్రికలో ప్రచురితం అయిన వార్తకు టీడీపీ నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి స్పందించారు.వినోద్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పంచాయతి సెక్రటరీ రాజశేఖర్ పంచాయతి కార్మికులచే పంచాయతీ పరిధిలో గురువారం దోమల మందులు స్ప్రే చేయించారు.ఈ సందర్భంగా కోట పంచాయతీ ప్రజల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డికి స్పందించిన పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ కి కోట ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజా సమస్యలపై పోరాడుతానని గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, వార్డు మెంబర్లు కిరణ్ కుమార్,విజయమ్మ, సుహాసిని పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## పిచ్చాటూరు లో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



వరదయ్యపాలెం జనవరి 23(శ్రీ చక్ర)43 కిలోల నారా లోకేష్ బర్త్ డే కేక్ ను కట్ చేసిన ఎమ్మెల్యేపేదలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నదానంపిచ్చాటూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ 43వ జన్మదినాన్ని పురస్కరించుకొని 43 కిలోల కేక్ ను ఎమ్మెల్యే ఆదిమూలం కట్ చేసి అందరికీ పంచుతూ సంబరాలు చేసుకున్నారు.అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే చేతులు మీదుగా చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో...., కోటలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు...,

## బాల సదన్ వసతి లో దుప్పట్లు పంపిణీ...,





కోట :జనవరి 23 (శ్రీ చక్ర): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఐటీ,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కోట మండలంలో అత్యంత వైభవంగా జరిగాయి.కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను వినూత్నంగా,సేవా దృక్పథంతో నిర్వహించారు.కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి.బాలసదనం వసతిగృహంలోని విద్యార్థినుల మధ్య నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి భారీ కేకును కట్ చేసి విద్యార్థులు కు పంచిపెట్టారు. విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 40 మంది విద్యార్థినులకు దుప్పట్లు, పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో లోకేష్ బాబు ముఖ్యమంత్రి అవ్వాలి అని ?నారా లోకేష్ బాబు తనదైన ముద్రతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గుర్తు చేశారు.యువగళం పాదయాత్ర ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి,తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారని తెలిపారు.భవిష్యత్తులో నారా.లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావాలన్నదే తమ కోరికని వినోద్ కుమార్ రెడ్డి తెలియజేశారు.పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ లోకేష్ ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని తెలిపారు.?ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి,కోట సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ,ఉప సర్పంచ్ గాది. విజయభాస్కర్,గండవరం.సుష్మా రెడ్డి,ఎంపీటీసీ షేక్ మొబిన్ భాష,పాదర్తి కోటారెడ్డి,కొనిశెట్టి. రమేష్,అల్లం.రమణయ్య,ఆవుల. సుబ్బయ్య, తీగల.సురేష్ ప్రసాద్, మాజీ సర్పంచ్ బొౖర. పద్మమ్మ ,మాజీ ఎంపీటీసీ షేక్. యస్ దాని భాష,షేక్ షాన్ భాష,రుద్రవరం సర్పంచ్ కృష్ణయ్య,సిద్దవరం సొసైటీ డైరెక్టర్ జరుగుమల్లి. కోటేశ్వర రావు,మాజీ ఎంపిటిసి.బాల సుబ్రమణ్యం, చెందోడు నాయకులు రఘురామ్, మర్రిపోలయ్య,మాజీ తిమ్మనాయు డుపాలెం సర్పంచ్ మూర్తి ఆనంద కృష్ణమూర్తి,వార్డు సభ్యులు పేర్నేటి కిరణ్,బండి చిరంజీవి,అఖిల్, ఆరిఫ్,ఊటు కూరు హనుమంత రెడ్డి,షేక్ రఫీ,షేక్ ఇస్మాయిల్,మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ అన్వర్ భాష మరియు నాయకులు,కా ర్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని లోకేష్ జన్మదిన వేడుకలును విజయవంతం చేశారు.

# ఘనంగా నారా.లోకేష్ బాబు జన్మదిన వేడుకలు..,

## ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు షేక్.జలిల్ అహ్మద్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం.., ఎమ్మెల్యే పాశం సునీల్ దాతృత్వంతో ఫ్రీజర్ బాక్స్ కోసం 70 వేల చెక్కును అందజేత...,





కోట :జనవరి 23 (శ్రీ చక్ర): రక్తదానంతో అపాయంలో ఉన్న వారి ప్రాణాలు రక్షించుటతో పాటు రక్తదానం చేసిన వారికి కూడా ఆరోగ్యవృద్ధి కలుగుతుందని తిరుపతి పార్లమెంట్ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలిల్ అహ్మద్ పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి,ఏపీ మానవ వనరుల అభివృద్ధి,ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు కోట పట్టణంలోని షాదీ మంజిల్ లో కోట మండలం టీడీపీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలిల్ అహ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. షేక్ జలిల్ అహ్మద్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు అధికసంఖ్యలో రక్తదానం చేశారు.ఈ మెగా రక్తదాన శిబిరం గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ రక్తం నిధి కేంద్రం, గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించ గా ఈరక్తదాన శిబిరాలు షేక్.జలీల్ అహ్మద్ ప్రారంభించి మొదటగా అయన రక్తదానం చేశారు .తెలుగుదేశంకార్యకర్తలు నాయకులు వినివిగా తరలివచ్చి రక్తదానం చేశారు.పలు గ్రామాల నుంచి వచ్చిన తెలుగుదేశం కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మంత్రి నారా లోకేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రక్తదానం చేశారు. వీరికి రక్త నిధి కేంద్రం వారు ఫ్రూట్స్ జ్యూస్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ వేడుకలలో కోట మండలం టీడీపీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, షేక్ జలిల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి,టీడీపీ నాయుకులు పాల్గొని కేకును కట్ చేశారు.నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జలిల్ అహ్మద్ మాట్లాడుతూ ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టడానికి నారా లోకేష్ సర్వశక్తులు ఒడ్డిస్తున్నారని అన్నారు.తాతకు తగిన మనుమడిగా,తండ్రికి తగిన తనయుడిగా లోకేష్ పాలనలో టెక్నాలజీతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఏపీకి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు,నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.విద్యారంగంలో కూడా ఆయన ఆలోచనలు పేదల బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులు లోకేష్ కి ఎప్పుడూ ఉంటాయన్నారు.భవిష్యత్తు ముఖ్యమంత్రి నారా లోకేష్ బాబు అని అయన కొనియాడారు.అనంతరం పలువురు టీడీపీ నాయుకులు మాట్లాడి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ దాతృత్వంతో ఫ్రీజర్ బాక్స్ కోసం టీడీపీ నాయకురాలు సుహాసిని కి 70 వేల రూపాయలు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ , తిరుపతి జిల్లా రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి,వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్,కోట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు,తిరుపతి జిల్లా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వాకా విజయభాస్కర్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు దారా. నరేష్,టీడీపీ నాయుకులు మిజూరు మల్లికార్జున రావు షంషుద్దీన్,నౌషద్ బాషా, పిఎసిఎస్ చైర్మన్ చాపల శ్రీనివాసులు,పలగాటి జితేందర్ రెడ్డి, అక్బర్ బాషా,నయాబ్, తల్లం శ్రీనివాసులు,నంద మోహన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు మర్రి పోలయ్య,ఎంపీటీసీ యానాటి నారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి,చిరంజీవి, ప్రశాంత్,గూడూరు నియోజవర్గం ఎస్ఎస్ఎల్ ఉపాధ్యక్షులు వాటంభేటీ చెంగల్ రావు, టిడిపి కోట మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మిజూరు మధు బాబు, యువత అధ్యక్షులు చల్లా సురేష్,బందెల రఘురామ్,పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ సిద్ధప్ప రెడ్డి పోలమ్మ, మహిళా నాయకురాలు సుభాషిని,షేక్ మస్తాన్ బాషా, గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా సెక్రెటరీ పెనుబోతు వేణు, ,ప్రశాంత్, నాగేంద్ర, కిల్ల రోహిత్, ధనుంజయ్,రాకేష్, కోటి, టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం..., చిన్నారులకు విద్యాసామాగ్రి మిఠాయిలు,పంపిణీ

కోట: జనవరి 23 (శ్రీ చక్ర):వసంత పంచమి నీ పురస్కరించుకుని కోట మండలం చెందోడు గ్రామంలోని ఎం వి రావు ఫౌండేషన్ కార్యాలయంలో శుక్రవారం సరస్వతీదేవి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వసంత పంచమిని పురస్కరించుకొని వేద పండితుల ద్వారా సరస్వతీ పూజ కలశ పూజ నిర్వహించి అనంతరం 40 మంది చెందోడు గ్రామంలోని వడ్డేపాలెం, దళితవాడ,నీలగిరి గిరిజన సంఘం అంగనవాడి కేంద్రాలలో నూతనంగా చేరిన చిన్నారుల తో వేదమంత్రాల మధ్య అక్షరాభ్యాసం బీజాక్షరి మంత్రాలతో సామూహిక అక్షరాభ్యాసం జరిగింది. కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం... కోటారెడ్డి లోకేష్ శ్వేత దంపతుల కుమార్తె లషిక నూతన విద్యాభ్యాసమును పురస్కరించుకుని అంగనవాడి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట ఐసిడిఎస్ సిడిపిఓ కే ముని కుమారి, కోట మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్యలు అంగనవాడి చిన్నారులకు అక్షరాలు దిద్దించి ఓనమాలు నేర్పించారు. ముందుగా సరస్వతీ దేవికి... పూజలు నిర్వహించి స్వర్గీయ ఎం వెంకటేశ్వరరావు వారి శ్రీమతి ఎం ఆదిలక్ష్మి గార్ల చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పువరపు లీలా మోహన్ కృష్ణ,కార్యదర్శి ఎం విజయలక్ష్మి.జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయిని సుజాత, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడి ఉపాధ్యాయులు రూప,కోమది,రాజేశ్వరి,విద్యార్థినీ విద్యార్థులు,జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## బత్తల వల్లంలో ఘనంగా గొబ్బెమ్మ పండుగ ఎమ్మెల్యే శుభాకాంక్షలు

వరదయ్యపాలెం జనవరి 23(శ్రీ చక్ర) బత్తల వల్ల పంచాయతీ బత్తల వాళ్ళంలో ఎస్సీ కాలనీ నందు గొబ్బెమ్మ తిరణాలు గొబ్బమ్మ తిరణాల ఆడపడుచులందరు సంతోషంగా జరుపుకొనే పండుగ అనే ఆలోచనతో సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం గొబ్బెమ్మ తిరణాలకు ఆర్థిక సహాయం చేశారు... అదేవిధంగా బత్తల వల్లనీ పంచాయతీ ఎస్సీ కాలనీ గ్రామ గొబ్బెమ్మ తిరణాలకు పలువురు నాయకులు ప్రజలు ఐకమత్యంగా జరుపుకోవాలని అభిమానంతో సహాయం చేసిన వారిలో వరదయ్యపాలెం మండల నాయకులు టీడీపీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి నిర్మల కుమార్, స్మైల్ ఏకో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లీ నాయుడు, ఎంపీపీ దామోదర్ రెడ్డి, వైస్సార్సీపీ మాజీ రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్ బాబు, టీడీపీ సింగిల్ విండో చైర్మన్ నందకిషోర్ రెడ్డి,వైస్సార్సీపీ గిరి రెడ్డి,ఉజ్వల రెడ్డి,తడ బాలరాజ్, వైస్సార్సీపీ సీనా రెడ్డి మైక్ నంద ఈ కార్యక్రమం విజయానికి ఆర్థిక సహాయం చేసినందుకు బత్తల వల్ల పంచాయతీకి ఎస్సీ కాలనీ ఆడపడుచులు గొబ్బెమ్మ తిరణాల లో కృతజ్ఞతలు తెలిపారు...



## ఏపీ టి ఎఫ్. మార్కాపురం మండల కమిటీ ఎన్నిక..





మార్కాపురం జనవరి 22 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీలో జరిగింది ఈ సందర్భంగా మార్కాపురం పట్టణ ఏపీటీఎఫ్ 1938 నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికలో నార్నిపాటి ఏలియా పట్టణ అధ్యక్షులుగాను డి మస్తాన్వలి. మ్యూజిక్ టీచర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గాను ఎన్నుకోవడం జరిగింది ఈ ప్రక్రియను జిల్లా అధ్యక్షులు రాకేటి సంజీవ కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ 1938 నాయకులు ఎస్సీ కుమార్ సుధాకర్ డి జేమ్స్ ప్రభాకర్ గారు షేక్ మహమ్మద్ రఫీ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు ఉపాధ్యాయులపై యాప్ ల భారము తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు



మార్కాపురం జనవరి 23 ( శ్రీ చక్ర)మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల,. నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ, స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తుల్లో ఆయన ఒకరు అని, "నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను"× అనే నినాదంతో బ్రిటిష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తించిన మహనీయుడు నేతాజీ అని అలాంటి వ్యక్తి జన్మదినాన్ని నిర్వహించడంచాలా ఆన ందదాయకమని తెలియజేశారు..పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... బ్రిటిష్ వారి నుండి బానిస సంకెళ్లను విడిపించి మనకు స్వాతంత్ర్యం అనే ఫలాలను అందించిన గొప్ప మహనీయులలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు ఒకరు అని తెలియజేశారుఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్సిసి మరియు స్కౌట్ విద్యార్థుల ద్వారా గౌరవ వందనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఎఫ్.ఎన్.హెచ్.డబ్ల్యు.పై.ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం





మార్కాపురం జనవరి 23 (శ్రీ చక్ర) మార్కాపురం జిల్లాలోని వెలుగు డిఆర్డిఏ సిబ్బంది అయినా ఏపీఎం లు, సీసీ లందరికీ సూర్య ఫంక్షన్ హాల్ నందు జండర్ ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు కార్యక్రమాల పైన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని డీపీఎం హెచ్డి సుభాషిని గారి అధ్యక్షతన నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో శ్రీనిధి డీజీఎం గారు ఉమామహేశ్వరరావు గారు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏజీఎం ఉదయ్ కుమార్ మార్కాపురం జిల్లా ఏజిఎం చిన్న బుల్లయ్య పాల్గొని శ్రీనిధి విషయాలను తెలిపారు శ్రీనిధి మహిళా సంఘ సభ్యులు ఏర్పాటు చేసుకున్న బ్యాంక్ అని తక్కువ వడ్డీకి రుణాలు పొంది ఆర్థికంగా మన సంఘ సభ్యులు ఎదిగే విధంగా సిబ్బందికి కృషి చేయాలని డీజీఎం గారు తెలిపారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా లక్ష్మీనారాయణ ఏపిఎం గోపాల్ రెడ్డి ఏపి ఎం, పి రమేష్ ఎపిఎం,డి పిచ్చయ్య ఏపిఎం రిసోర్స్ పర్సనల గా వ్యవహరించి లింగ వివక్షత జెండర్ కు సంబంధించిన చట్టాలు ఆరోగ్యము పోషణ పరిశుభ్రత మహిళా చట్టాలు బాల కార్మిక వ్యవస్థ బాల్యవివాహాలు మొదలగు అంశాల పైన శిక్షణ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లాలోని ఏపి ఎంలు సీసీలు పాల్గొన్నారు

# యువ నాయకత్వానికి ప్రతీక మంత్రి లోకేష్

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**గొల్లపాలెంలో వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ బర్త్ డే వేడుకలు**

**పేదలకు దుప్పట్లు చీరలు స్వీట్లు పండ్లు పంపిణీ**

**భారీగా తరలివచ్చిన కూటమి పార్టీ శ్రేణులు– భారీ అన్నదాన కార్యక్రమం**





కాజులూరు, జనవరి 23( శ్రీచక్ర) కాజులూరు మండలం గొల్లపాలెంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు , నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , అయన తండ్రి వాసంశెట్టి సత్యంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నారా లోకేష్ యువతకు ఆశాకిరణమని, సేవ, సంకల్పం, సాంకేతికతతో రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్న నాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు. చంద్రబాబు నాయుడు కాకుండా నారా లోకేష్ ఆధ్వర్యంలోవిద్య, నైపుణ్యాభివృద్ధి, యువత సాధికారతలో లోకేష్ చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారాయని పేర్కొన్నారు. ఆర్భాటాలకు కాకుండా సేవే లక్ష్యంగా జన్మదినాలను జరుపుకోవాలనే ఆలోచనకు లోకేష్ జీవితం ఒక ఉదాహరణ అన్నారు. పేదల, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఆయన నిజమైన జన్మదిన సందేశం అని మంత్రి సుభాష్ తెలిపారు. వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ లోకేష్ సేవలను కొనియాడుతూ కూటమి శ్రేణుల ఐక్యతే రాష్ట్రాభివృద్ధికి బలమని స్పష్టం చేశారు.నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రు వీర్రాజు మాట్లాడుతూ జగన్ పరిపాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారినప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారులు మెరుగుపరిచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ ల కృషి ఎంతైనా ఉందన్నారు. కార్యకర్తలకు సైతం అయిదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ తెచ్చి ఆపదలో వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు కృషి చేసింది నారా లోకేష్ అని సమావేశంలో గుర్తు చేశారు. ఈ సందర్భంలో చంద్రు వీర్రాజు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ఇక్కడకు తరలివచ్చిన మహిళలు సమక్షంలో కేక్ కట్ చేసి గ్రామంలో లోకేష్ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. అనంతరం చంద్రు వీర్రాజు చౌదరి సమకూర్చిన దుప్పట్లు, చీరలు, స్వీట్లు పండ్లు,పాలు, మంత్రి సుభాష్ ,ఆయన తండ్రి సత్యం ,పార్టీ శ్రేణులు సమక్షంలో నిరుపేదలకు అందజేశారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ప్రతి సంవత్సరం వీర్రాజు చౌదరి ఒక వేడుకగా నిర్వహించడం ఆనవాయితీ కాగా ప్రస్తుతం శుక్రవారం జరిగిన పుట్టినరోజు వేడుకల్లో మంత్రి సుభాష్ ముఖ్యఅతిగా రావడం ఆయన చేతుల మీదగా చౌదరి సమకూర్చిన నూతన వస్త్రాలను పంపిణీ చేయడంతో పాటు భారీ అన్నదాన కార్యక్రమం సైతం నిర్వహించడం ఒక ప్రత్యేకత సంతరించుకున్న సందర్భంగా కార్యక్రమాన్ని ఇంతగా ఘనంగా నిర్వహించిన చంద్రు వీర్రాజు చౌదరిని పార్టీ శ్రేణులతో పాటు హాజరైన ప్రతి ఒక్కరు చౌదరిని అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ ,శెలపాక నీటి సంఘం అధ్యక్షులు తాడి మాచారెడ్డి , సొసైటీ అధ్యక్షులు అంగర కృష్ణ,బొండా వెంకన్న, జనసేన యువనేత డేగల నాగేంద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగేంద్ర, చవ్వాకుల నారాయణమూర్తి, నక్కా శ్రీను, కొత్తపల్లి శ్రీనుబాబు, కంచుమర్తి బాబూరావు, నియోజకవర్గ స్థాయిలో కుటుంబ పార్టీ కేంద్రం పలువురు శ్రేణులు పాల్గొనగా దీంతో మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వీర్రాజు చౌదరి ఇంటి వద్ద పండగ వాతావరణం నెలకొంది

# బంధనపూడి సర్పంచ్ తిరుమలవేణికి దక్కిన అరుదైన గౌరవం

**గణతంత్ర దినోత్సవ కవాతుకు కార్యక్రమానికి ఢిల్లీ రావాలని ప్రత్యేక ఆహ్వానం**

**తనకు ఇలాంటి గౌరవం దక్కడం ఆనందంగా ఉంది: తిరుమల వేణి**



కాజులూరు, జనవరి 23( శ్రీచక్ర)బందనపూడి గ్రామ సర్పంచ్ డేగల తిరుమలవేణి సత్యనారాయణకు ఢిల్లీలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జరిగే కవాతు,చారిత్రాత్మిక ప్రదేశాలు సందర్శనకు పిటిబిఐ ప్రత్యేక ఆహ్వానం పంపింది.దీంతో డేగల నాగేంద్ర ఫౌండేషన్ అధినేత మాతృమూర్తి అయిన తిరుమలవేణికి అరుదైన గౌరవం దక్కింది. జనవరి 26 రిపబ్లిక్ డే(గణతంత్ర దినోత్సవం) ను పురస్కరించుకునిఎడిటోరియల్ నుండి హృదయపూర్వక శుభాకాంక్షలుతెలుపుతూ న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ప్రౌడ్ టు బి ఆన్ ఇండియన్ చొరవలో భాగం కావాలని తిరుమల వేణి ని ఆహ్వానించారు ఈ ప్రతిష్టాత్మక జాతీయ కార్యక్రమంలో భాగంగా, మన దేశం యొక్క ఐక్యత, వైవిధ్యం మరియు ప్రజాస్వామ్య నీతిని ప్రతిబింబించే గణతంత్ర దినోత్సవ పరేడ్‌ను వీక్షించడానికి ఎంపిక చేసిన ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం భారతదేశాన్ని సందర్శిస్తుందని,భారతదేశ రాజ్యాంగ విలువలు మరియు జాతీయ వారసత్వంపై వారి అవగాహనను మరింతగా పెంచుకోవడానికి ఈ సందర్శన రూపొందించ బడినట్లు పేర్కొన్నారు.చారిత్రాత్మక మరియు సాంస్కృతికంగా ముఖ్యమైన ప్రదేశాలకు కవాతు మరియు మార్గనిర్దేశిత సందర్శనలతో పాటు, ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జాతీయ నాయకత్వం మరియు పాలన పట్ల అర్థవంతమైన అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రత్యేకమైన ఉన్నత స్థాయి సంభాషణలు ఉండటంఇందులో భాగంగా జార్జ్ కురియన్ తో ప్రత్యేక సంభాషణ మరియు విందు,మైనారిటీ వ్యవహారాల సహాయ మంత్రి, భారత ప్రభుత్వం.భారత ప్రభుత్వ పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ సహాయ మంత్రి , పర్యాటక శాఖ సహాయ మంత్రి శ్రీ సురేష్ గోపితో అల్పాహార విందు సంభాషణలు అలాగే భారత ఉపరాష్ట్రపతితో అధికారిక సమావేశం, దేశంలోని రెండవ అత్యున్నత రాజ్యాంగ అధికారంతో విద్యార్థులు నిమగ్నమయ్యే అవకాశాన్ని కల్పిస్తుందని.ఈ కార్యక్రమంలో అత్యంత ముఖ్యమైన దశగా, భారత ప్రధానమంత్రితో సమావేశం , తిరోగమనం, పిటిబిఐ అనుభవానికి నిజంగా స్ఫూర్తిదాయకమైన పరాకాష్టను సూచిస్తుంది.ఈ చొరవకు మీ సహకారం మరియు మద్దతు మాకు గౌరవంగా ఉంటుంది, ఇది పాల్గొనే విద్యార్థుల అనుభవాన్ని బాగా మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు.రామచంద్రపురం నియోజవర్గంలో, డేగల నాగేంద్ర ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు స్కాలర్ షిప్స్ , నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివించడం, వృద్ధులు, వికలాంగులుకు ఆర్థిక సహాయం అందించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ వంటి ప్రజా రంజక సేవా కార్యక్రమాలు చేయడంతో ప్రత్యేక ఆహ్వానం అందుకున్న తిరుమల వేణి కి బందనపూడి గ్రామ ప్రజలు,కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు అభినందించారు.

# మోడరన్ హైస్కూల్ లో ఆకట్టుకున్న ఎగ్జిబిషన్

రామచంద్రపురం, జనవరి 23( శ్రీచక్ర) రామచంద్రపురం పట్టణం ఎస్.ఎం.డి మోడరన్ హైస్కూల్ లో శుక్రవారం నిర్వహించిన విద్యార్థుల ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది.ఈ ఎగ్జిబిషన్ ని ఎంఈఓ లు వీర రాఘవరెడ్డి,నాగేశ్వరి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి చంద్రమౌళి సంయుక్తంగా ప్రారంభించారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన 84 ప్రాజెక్టును విద్యార్థులు వినూత్నంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ... విద్యార్థుల్లో సృజనాత్మకతను మరింత మెరుగుపరచడానికి ఇటువంటి ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభా పాటవాలను వ్యక్తీకరించే విధంగా ప్రతి సంవత్సరం ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో వివిధ పాఠశాలలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్ వీక్షించారు. కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు, హై స్కూల్ హెచ్. ఎం. ఎం చిట్టిబాబు,హైస్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు .



## ఇమ్మడి కి రథసప్తమి మహోత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేసిన చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు




మార్కాపురం జనవరి 23 (శ్రీ చక్ర)మార్కాపురం నియోజకవర్గ జనసేన కార్యాలయం నందు మార్కాపురం శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి దశమ రథసప్తమి మహోత్సవానికి దేవస్థాన కమిటీ సభ్యులు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ గ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో సినిమా రెడ్డి టెక్కలి కాశీ విశ్వనాథం పలువులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మారుతున్న కాలంలో ప్రతి మనిషికి జీవిత బీమా అవసరం



మార్కాపురం జనవరి 23 ( శ్రీ చక్ర)మార్కాపురం ఎల్ ఐ.సిపాలసీ అందరికీ అవసరం :మారుతున్న సమాజం లో ప్రతి మనిషి కి ఒఎఅ పాలసీ ఆ ర్థిక భరోసా ఇస్తుందని, ప్రతి మనిషి అవసరానికి తగిన వివిధ రకాల పాలసీలు భారతీయ జీవిత బీమా సంస్థ తక్కువ ప్రీమియం తో ప్రజలకు అందిస్తున్నదని మార్కాపురం ఒఎఅ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ. దమ్ము చెన్నయ్య గారు తెలియజేసారు. ఒఎఅ సీనియర్ అసోసియేట్ శ్రీ జె. జవహర్ సారద్యం లో నిర్వహించిన ఏజెంట్స్ సమావేశం లో అయన పాల్గొని ఏజెంట్ మిత్రులు ఎక్కువ మంది ప్రజలకు బీమా సౌకర్యం కలిగించి సంస్థ పురోభివృద్ధికి సహకరించాలని , ఈ ఆర్థిక సంవత్సరం లో జవహర్ టీం నెల్లూరు డివిజన్ లో ముందజలో ఉండాలని సూచించారు. బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ఖాదర్ మస్తాన్ గారు, నెల్లూరు డివిజన్ మేనేజర్ శ్రీ ఫయాజ్ అహ్మద్ గారు, ఒంగోలు మేనేజర్ సాయి హరిప్రసాద్ మరియు అనేకమంది ఏజెంట్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కోలంకలలో 200 మందికి దంతవైద్య పరిక్షలు.పదివేల రూపాయలమందులు పంపిణీశిబిరానికి అనూహ్య స్పందన



కాజులూరు, జనవరి 23( శ్రీచక్ర) కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు ఆధ్వర్యంలో కోలంక సొసైటి ఆవరణలో నిర్వహించిన ఉచిత దంతవైద్య శిబిరాని అనైక స్పందన లభించింది . శుక్రవారం ద్రాక్షారామ భీమేశ్వర డెంటల్ హాస్పిటల్ అధినేత డా.క్రాంతి కుమార్ చే జరిగిన దంత పరిక్షలు మెగా దంత వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా పంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులకు ప్రజలకు దంత సంరక్షణపై అవగాన కల్పించడంతో పాటు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి సుమారు పది వేలు రూపాయలు విలువ అయిన మందులు, టూత్ పేస్టులు మౌత్ వాష్లు అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొండా వెంకన్న, గ్రామ టీడీపీ అధ్యక్షుడు దాట్ల బుచ్చి వెంకటపతి రాజు,రైతులు ,ప్రజలు,జనసేన నాయకులు, తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముమ్మరంగా తహసీల్దార్ కార్యాలయంలో మరమ్మత్తులు

కోట :జనవరి( 23) : గత ఎన్నో సంవత్సరాలనుండి పాత తహసీల్దార్ కార్యాలయం కోట తహసీల్దార్ కార్యాలయం లోపల గోడలు పగుళ్ళు గురై మరమ్మత్తులుకు గురి కావడంతో తహసీల్దార్ కటారి.జయ జయ రావు చోరువ తీసుకుని ఆయా పగుళ్లను తీసేసి వాటి స్థానంలో సిమెంట్ తో నింపి రంగులు వేయడం జరిగింది.అదేవిధంగా నూతన తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కార్యాలయం లైటింగ్ బోర్డును ప్రత్యేకంగా జిల్లా పేరు మార్చి ఏర్పాటు చేయడంతో దీనితో ఒక్కసారిగా తహసీల్దార్ కార్యాలయం కళకళలాడుతుంది. తహసీల్దార్ కార్యాలయానికి వస్తున్నా ప్రజలు కూడా ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయానికి ఓ వెలుగు వచ్చిందని చెప్తున్నారు. ఏదెమైనప్పటికి తహసీల్దార్ స్పందించి కార్యాలయంపై బాధ్యత తీసుకుని మరమ్మత్తులు చేయపించడంపై తహసీల్దార్ కే.జే జే రావు పట్ల పై సంతోషంగా ఉందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.మరమ్మత్తులు చేస్తున్న గదులను తహసీల్దార్ క్షుణ్ణంగా పరిశీలించారు.అంతేకాకుండా మండలంలోని అన్నీ గ్రామాలు నుండి పలు రెవిన్యూ సమస్యలుపై తహసీల్దార్ కార్యాలయానికి వస్తుంటారని, అలాంటి సమయంలో టాయిలెట్ సౌకర్యం లేకపోవడంతో వారి కోసం నిధులు క్రింద తహసీల్దార్ ఆవరణం ప్రక్కనే నూతనంగా వివిధ రకాల టైల్స్ ముక్కలతో టాయిలెట్ లును నిర్మించారు. దీనితో తహసీల్దార్ కార్యాలయంలో ఇలాంటి వసతులు,సౌకర్యవంతమైన వాతావరణంను ఏర్పాటు చేయడంతో పలువురు తహసీల్దార్ ను అభినందిస్తున్నారు.

# అధిక రక్తపోటు (హైబీపీ) ఉన్నవారు ఉప్పు తీసుకోవడం తగ్గిస్తే చాలదు..




అధిక రక్తపోటుతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని చెప్పవచ్చు. మారిన జీవనశైలే ఇందుకు ప్రధాన కారణం. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. రక్తపోటు అనగానే ముందుగా అందరూ ఉప్పును తక్కువగా తీసుకోమని సూచిస్తూ ఉంటారు. రక్తపోటుతో బాధపడే వారు రోజూ 6 గ్రాముల కంటే తక్కువ ఉప్పును తీసుకోవాలని వైద్యులు చెబుతూ ఉంటారు. అయితే తాజా పరిశోధనలు ఉప్పును తక్కువగా తీసుకున్నంత మాత్రాన రక్తపోటు తగ్గదని పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్లే రక్తపోటు అదుపులో ఉంటుందని చెబుతున్నాయి.కెనడా పరిశోధకుల అధ్యయనం..

కెనడాలోని వాటర్‌లూ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఉప్పును తగ్గించడంపై మాత్రమే దృష్టి పెట్టడం కంటే పొటాషియం, సోడియం నిష్పత్తిని పెంచడం రక్తపోటు నియంత్రణకు మరింత ప్రభావవంతంగా ఉంటుందని సూచిస్తున్నారు. సాధారణంగా మనకు అధిక రక్తపోటు ఉన్నప్పుడు తక్కువ ఉప్పును తీసుకోవాలని సలహా ఇస్తారు. అయితే ఆహారంలో భాగంగా అరటిపండు, బ్రోకలీ వంటి పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకున్నప్పుడు ఉప్పును తగ్గించినప్పటి కంటే కూడా రక్తపోటు స్థాయిలు ఎక్కువ తగ్గుతాయని పరిశోధకులు చెబుతున్నారు.

పొటాషియం చేసే మేలు..ఆహారంలో అధిక ఉప్పు శరీరం నీటిని నిలుపుకునేలా చేస్తుంది. ఇది రక్తనాళాలపై ఒత్తిడిని పెంచుతుంది. చివరికి మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. ఉప్పును తగ్గించడం ప్రయోజకరంగా ఉన్నప్పటికీ, పొటాషియం శరీరం నుండి అదనంగా ఉన్న సోడియంను బయటకు పంపడానికి, రక్తనాళాల గోడలను సడలించడానికి సహాయపడుతుంది. పొటాషియం, సోడియం రెండూ కూడా ఎలక్ట్రోలైట్లు. నరాల సిగ్నలింగ్, కండరాల సంకోచాలు, ద్రవ సమతుల్యత వంటి శారీరక విధులను ఇవి నిర్వర్తిస్తాయి. పరిశోధనల ప్రకారం పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల ఎలక్ట్రోలైట్ల సమతుల్యత పునరుద్ధించడంతో పాటు రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది.

ఈ ఆహారాలను తినాలి..మారిన ఆహారపు అలవాట్ల కారణంగా ప్రజలు సోడియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకుంటున్నారు. దీంతో రక్తపోటుతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. అధిక రక్తపోటు కారణంగా గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కనుక రక్తపోటుతో బాధపడే వారు ఉప్పును తక్కువగా తీసుకోవడంతో పాటు పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడానికి ప్రయత్నించాలి. భోజనంలో అరటిపండు, చిలగడదుంప, కాయధాన్యాలు, అవకాడో వంటి వాటిని తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారే కాకుండా ఆరోగ్యవంతమైన వ్యక్తులు కూడా పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల భవిష్యత్తులో రక్తపోటు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

# చక్కెర మన శరీరానికి ఎన్ని విధాలుగా చేటు చేస్తుందో తెలుసా..?

మనం ఆహారంలో భాగంగా చక్కెరను కూడా తీసుకుంటూ ఉంటాం. టీ, కాఫీ వంటి వాటితో పాటు తీపి వంటకాల తయారీలో కూడా చక్కెరను విరివిగా ఉపయోగిస్తూ ఉంటాం. చక్కెరతో చేసే తీపి వంటకాలు చాలా రుచిగా ఉంటాయి, వీటిని అందరూ ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే చక్కెరను తీసుకోవడం వల్ల డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్య ఒక్కటే వస్తుందని అందరూ భావిస్తూ ఉంటారు. కానీ చక్కెర మన శరీరంలో అన్ని అవయవాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. దీర్ఘకాలిక ఆరోగ్యంపై చక్కెర తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. గుండె, కాలేయం, మెదడు, చర్మం ఇలా అన్ని అవయవాలపై చక్కెర చెడు ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఈ లక్షణాలు మనకు వెంటనే కనిపించవు. కానీ కాలక్రమేణా మనం చక్కెర దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. చక్కెర మన శరీరంలో వివిధ అవయవాలపై ప్రభావాన్ని ఎలా చూపిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

క్యాన్సర్‌కు దారి తీస్తుంది..

మధుమేహానికి చక్కెర ఒకే ఒక కారణం కాకపోయినప్పటికి ప్రధాన కారణం అని చెప్పవచ్చు. అధిక చక్కెరను తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. దీని వల్ల మధుమేహాన్ని నిర్వహించడం చాలా కష్టంగా మారుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల కళ్లు, మూత్రపిండాలు, నరాలు, గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది. అదేవిధంగా చక్కెరను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. దీర్ఘకాలం పాటు ఉండే ఊబకాయం క్యాన్సర్ కు కూడా దారి తీస్తుంది. అధిక చక్కెర తీసుకోవడం వల్ల 60 నుండి 95 శాతం క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. కనుక చక్కెర తీసుకోవడం తగ్గించాలి. ఇక



చక్కెరను తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి.

లిపిడ్ ప్రొఫైల్..

రోజువారి చక్కెర పానీయాల వినియోగం లిపిడ్ ప్రొఫైల్ తో కూడా ముడిపడి ఉంటుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ ల ప్రమాదాన్ని పెంచుతుంది. మన శరీరంలో ఉండే కాలేయం చక్కెరలో ప్రధానమైన ఫ్రక్టోజ్ ను ప్రాసెస్ చేస్తుంది. అధికంగా చక్కెరను తీసుకోవడం వల్ల కాలేయ కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. ఇది ఫ్యాటీ లివర్ కు దారి తీస్తుంది, ఫైబ్రోసిస్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. చక్కెరను ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలోకి క్యాలరీలు ఎక్కువగా వచ్చి చేరతాయి, చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కూడా కలగదు. ఇది మనం అతిగా తినడాన్ని ప్రోత్సహిస్తుంది. అదనపు చక్కెర ఇన్సులిన్, లెప్టిన్ అనే హార్మోన్లకు కూడా అంతరాయాన్ని కలిగిస్తుంది. దీంతో శరీర బరువు పెరుగుతుంది. రక్తంలో చక్కెర పెరుగుదల, క్రాష్ లు న్యూరోట్రాన్స్ మిటర్ లను ప్రభావితం చేస్తుంది, మెదడులో వాపును పెంచుతుంది. తద్వారా మానసిక సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంది.

మెదడు ఆరోగ్యం..

చక్కెర తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గేలా కూడా చేస్తుంది. చక్కెర ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల మెదడు క్షీణత వేగవంతంగా జరుగుతుంది. అలాగే చక్కెరను అతిగా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ తో పాటు రక్తపోటు కూడా పెరుగుతుంది. ఇవి రెండూ కూడా మూత్రపిండాలపై తీవ్రప్రభావాన్ని చూపిస్తాయి. కాలక్రమేణా ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారి తీస్తుంది. అతిగా చక్కెరను తీసుకోవడం వల్ల మొటిమలు, చర్మంపై మంట, వృద్ధాప్య ఛాయలు ఎక్కువగా వస్తాయి. దంతాల సమస్యలు కూడా పెరుగుతాయి. చిగుళ్ల సమస్యలతో పాటు దంతాలు పుచ్చిపోవడం వంటివి కూడా జరుగుతాయి. ఇలా చక్కెర మన శరీరంలో ఉండే అన్ని అవయవాలపై చెడు ప్రభావాన్ని చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. కనుక చక్కెర, చక్కెర ఉండే ఆహారాలను, శీతల పానీయాలను తక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.



# ఇంట్లోనే తాజా పనీర్



రుచిని పంచుతూ, ఆరోగ్యం పెంచే పదార్థం పనీర్. ఒక్క పనీర్‌తో రుచికరమైన వంటకాలెన్నో చేసుకోవచ్చు. పనీర్ వండుకుందామని అనుకోగానే.. మార్కెట్‌కు పరుగులు తీస్తుంటాం. అయితే మార్కెట్‌లో పనీర్ కల్తీ జోరుగా సాగుతున్నది. ఏదిపడితే అది తీసుకొచ్చి వండుకుంటే ఆరోగ్యానికి బదులు అనారోగ్యం పాలవ్వడం ఖాయం. అలాకాకుండా ఇంట్లోనే స్వచ్ఛమైన, మృదువైన పనీర్ తయారు చేసుకోవచ్చు. అదెలాగంటే.. మారెట్ స్టయిల్ పనీర్ కోసం ముందుగా పాన్‌లో కొంచెం నీరు పోయండి. అందులో 2 లీటర్ల ఫుల్ ఫ్యాట్ క్రీమ్ మిల్ పోసుకోండి. ఇప్పుడు పాలను స్టవ్ మీద ఉంచి ఎకువ మంట మీద మరిగించాలి. అప్పుడప్పుడూ చెంచాతో కలుపుతూ.. పాలు బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి.ఇప్పుడు పాలు విరగడానికి వెనిగర్, నీరు కలిపి మరిగిన పాలలో పోయాలి. ఇప్పుడు పాలు విరగడం మీరు గమనించవచ్చు. అది జున్నులా కనిపిస్తుంది. విరిగిన పాలలో కొద్దిపాటి చల్లటి నీళ్ల పోయాలి. ఇప్పుడు ఒక శుభ్రమైన కాటన్ వస్త్రంతో విరిగిన పాలను వడకట్టుకోవాలి. అలా మిగిలిన జున్నును వస్త్రంలోనే ఉంచి ఆ మూటపై కాస్త బరువు పెట్టి.. 30 నిమిషాల పాటు అలాగే పెట్టాలి. తర్వాత.. వస్త్రం నుంచి పనీర్‌ను తీసి, ముక్కలుగా కట్ చేసుకుంటే సరి. మీరు వండుకున్న తర్వాత మిగిలిన పనీర్‌ను ఒక పాత్రలో వేసి, అందులో నీళ్లు నింపి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే.. వారం రోజులు ఫ్రెష్‌గా ఉంటుంది.

# మీకు నిరంతరం ఈ సంకేతాలు కనిపిస్తున్నాయా..?

## అయితే గుండె పోటు లక్షణాలు కావచ్చు జాగ్రత్త..!

ఏదైనా ఒక అనారోగ్య సమస్య వచ్చే ముందు మనకు కొన్నిలక్షణాలను చూపిస్తుంది. ఈ లక్షణాలు ముదిరే వరకు మనకు అనారోగ్య సమస్య ఉందనే తెలియదు. కొన్ని రకాల అనారోగ్య సమస్యలు అప్పటికప్పుడు వచ్చినా కొన్ని మాత్రం మనకు ముందు నుండే సంకేతాలను, లక్షణాలను కనబరుస్తూ ఉంటాయి. అలాంటి అనారోగ్య సమస్యల్లో గుండెపోటు ఒకటి. మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో గుండె ఒకటి. హృదయ స్పందన ప్రతి ఒక్కరి జీవితానికి చాలా ముఖ్యమైనది. గుండెపోటు వచ్చే శరీరం నిరంతరం సంకేతాలను ఇస్తూనే ఉంటుంది. ఈ సంకేతాలను అర్థం చేసుకోకపోవడం వల్ల, నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య తీవ్రమై కొందరు ప్రాణాలను కూడా విడుస్తున్నారు. వైద్యులు చెబుతున్న ప్రకారం గుండెపోటు రాకముందు శరీరం వివిధ సంకేతాలను ఇస్తుంది. ఈ సంకేతాలపై శ్రద్ధ వహించడం వల్ల మనం గుండెపోటు బారిన పడకుండా ఉండవచ్చు. అలాగే శరీర ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. గుండెపోటు వచ్చే ముందు మన శరీరం కనబరిచే లక్షణాల గురించి తెలుసుకుందాం.

ఛాతిలో ఒత్తిడిగా..



గుండెపోటు వచ్చే ముందు కొందరిలో ఛాతిలో ఒత్తిడిగా ఉంటుంది. దీనిని ఆంజినా అని కూడా పిలుస్తారు. ఈ సమయంలో ఊపిరాడకుండా ఉండడంతో పాటు ఆందోళనగా ఉంటుంది. గుండెకు రక్తప్రసరణ, ఆక్సిజన్ సరఫరా సరిగ్గా జరగనప్పుడు ఇలా జరుగుతుంది. తరచూ ఛాతిలో నొప్పి రావడం, ఒత్తిడి ఇలాగే కొనసాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఆకస్మాత్తుగా తలతిరగడం, చలి చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే ఆహారం సరిగ్గా తీసుకున్నప్పటికీ నీరసంగా ఉంటుంది. ఇది కూడా గుండె సమస్యకు సంకేతం కావచ్చు. గుండెతో పాటు ఊపిరితిత్తులు కూడా రక్తప్రసరణ లోపం వల్ల ప్రభావితం అవుతాయి. రక్తప్రసరణ సాఫీగా సాగకపోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. శ్వాస సరిగ్గా తీసుకోలేకపోవడం కూడా గుండెపోటు వచ్చే ముందు కనిపించే లక్షణాల్లో ఒకటి.

సరైన ఆహారాన్ని తీసుకోవాలి..

చక్కటి ఆహారాన్ని తీసుకున్నప్పటికి అలసటగా ఉంటుంది. గుండెకు రక్తప్రసరణ తక్కువగా ఉండడం వల్ల ఇలా జరుగుతుంది. ధమనుల్లో అడ్డంకులు ఏర్పడడం వల్ల కూడా ఇలా జరగవచ్చు. ఇక గుండెపోటు వచ్చే ముందు కనిపించే లక్షణాల్లో నిద్రలేమి కూడా ఒకటి. నిద్రలేమి ఇతర అనారోగ్య సమస్యలకు కూడా దారితీస్తుంది. కనుక నిద్రలేమి సమస్య తలెత్తిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే అలస్యం చేయకుండా గుండె సంబంధిత వైద్యుడిని సంప్రదించాలి. ఎలక్ట్రో కార్డియోగ్రామ్, రక్తపరీక్షలు చేయించుకోవడం మంచిది. ఈ లక్షణాలు గుండెపోటు కారణంగా వచ్చాయా లేదా ఇతర అనారోగ్య సమస్యల కారణంగా వచ్చాయా అని నిర్ధారించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలి. పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, తగినంత శారీరక శ్రమ ఉండేలా చూసుకోవడం చేయాలి. ఒత్తిడి, ధూమపానం, మద్యపానం వంటివి మానేయాలి. అలాగే జన్యుపరగంగా రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంటే తరచూ పరీక్షలు చేయించుకోవడం మంచిది.

# రోజూ సపోటా పండ్లను తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే.. వీరు మాత్రం తినకూడదు..!

మన ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో సపోటా పండు కూడా ఒకటి. ఈ పండు చాలా రుచిగా తియ్యగా ఉంటుంది. దీనిని పిల్లలు కూడా ఇష్టంగా తింటారని చెప్పవచ్చు. సపోటా పండులో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో రకాల పోషకాలు ఉన్నాయి. దీనిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. దీనిలో విటమిన్ ఎ, బి, సి, ఇ, క్యాల్షియం,ఫైబర్, మెగ్నీషియం, మాంగనీస్, పొటాషియం వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. సపోటాను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. సపోటాలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల మలబద్దకం సమస్య తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.ఎముకల దృఢత్వానికి..సపోటాలో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. రక్తప్రసరణను మెరుగుపరచడంలో, రక్తపోటును తగ్గించడంలో, చెడు కొలెస్ట్రాల్ ను తొలగించడంలో ఇవి ఎంతగానో సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సపోటా మనకు ఎంతో దోహదపడుతుంది. సపోటా పండ్లను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. సపోటా పండ్లను తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అలసటను తగ్గించి శక్తిని ఇవ్వడంలో ఇవి మనకు ఎంతో సహాయపడతాయి. తరచూ అలసట, బలహీనతతో బాధపడే వారు సపోటాను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. సపోటాలో ఉండే క్యాల్షియం ఎముకలను దృఢంగా ఉంచడంలో ఉపయోగపడుతుంది.కళ్ల ఆరోగ్యానికి..కళ్ల ఆరోగ్యానికి, చర్మ ఆరోగ్యానికి కూడా సపోటా ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. విటమిన్ ఎ కంటిచూపును మెరుగుపరచడంలో దోహదపడుతుంది. సపోటా పండును తీసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. ఇక రక్తహీనతతో బాధపడే వారికి సపోటా దివ్యౌషధంలా పని చేస్తుందని చెప్పవచ్చు. ఇందులో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గించడంలో ఎంతో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు దీనిని తీసుకోవడం వల్ల వారిలో పాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది.

# స్పోర్ట్స్ న్యూస్

# పట్టించుకోని సెలెక్టర్లు.. డబుల్ సెంచరీ బాదిన సర్ఫరాజ్ ఖాన్!

టీమిండియా బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి దుమ్మురేపాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నా..భారత సెలెక్టర్లు పట్టించుకోపోయినా.. ఏ మాత్రం నిరాశ చెందని సర్ఫరాజ్ తన బ్యాటింగ్‌తోనే ప్రశ్నలు సంధించాడు. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2025-26 రెండో దశ టోర్నీ తొలి మ్యాచ్‌లోనే విధ్వంసకర డబుల్ సెంచరీతో చెలరేగాడు. ఈ టోర్నీలో ముంబైకి ప్రాతినిథ్యం వహిస్తున్న సర్ఫరాజ్ ఖాన్.. హైదరాబాద్‌తో శుక్రవారం ప్రారంభమైన మ్యాచ్‌లో 206 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించాడు.219 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్స్‌లతో 227 పరుగులు చేశాడు. ఈ సీజన్ రంజీ ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్‌కు ఇదే తొలి శతకం కాగా.. ఓవరాల్‌గా 17వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. అతనికి ఇది ఐదో డబుల్ సెంచరీ. ఈ విధ్వంసకర డబుల్ సెంచరీతో



ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 5వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. 2019-20 సీజన్ తర్వాత అత్యధిక ఫస్ట్ క్లాస్ సెంచరీలు బాదిన మూడో బ్యాటర్‌గా సర్ఫరాజ్ ఖాన్ నిలిచాడు. అనుస్టప్ ముజుందార్, అమన్‌దీప్ ఖారేలు మాత్రమే అతని కంటే ఎక్కువ సెంచరీలు సాధించారు.ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ తరపున బరిలోకి దిగిన భారత పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను కూడా సర్ఫరాజ్ ఖాన్ చితక్కొట్టాడు. అతని బౌలింగ్‌లో 39 బంతులాడి 45 పరుగులు చేశాడు. సర్ఫరాజ్ ఖాన్ ధాటికి ఈ మ్యాచ్‌లో ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 560 పరుగుల భారీ స్కోర్ చేసింది. సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు ముంబై కెప్టెన్ సిద్దేష్ లాడ్(179 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 104) సెంచరీతో చెలరేగాడు.సువేద్ పర్కార్(98 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 75) హాఫ్ సెంచరీతో రాణించాడు. హైదరాబాద్ బౌలర్లలో రక్షణ్ రెడ్డి(4/107) నాలుగు వికెట్లు తీయగా.. రోహిత్ రాయుడు(2/123) రెండు వికెట్లు తీసాడు. మహమ్మద్ సిరాజ్, నితిన్ సాయి యాదవ్, కొడిమెలా హిమతేజ తలో వికెట్ తీసారు. సర్ఫరాజ్ ధాటికి హైదరాబాద్ బౌలర్లు ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు.ఇటీవల ముగిసిన విజయ్ హజారే ట్రోఫీలో కూడా సర్ఫరాజ్ ఖాన్ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ బాదాడు. బరోడాతో జరిగిన మ్యాచ్‌లో 16 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ టోర్నీలో ముంబై తరపున 6 ఇన్నింగ్స్‌లు ఆడి 303 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయినా సర్ఫరాజ్ ఖాన్‌కు భారత జట్టులో చోటు దక్కలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అవకాశం లేకపోతే.. కనీసం టెస్ట్ క్రికెట్‌లోనైనా ఎంపిక చేయాలని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# బహిష్కరణ.. బంగ్లాదేశ్‌పై ఐసీసీ తీసుకునే చర్యలు ఏంటంటే..?

భారత్ వేదికగా జరిగే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పాల్గొనబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) స్పష్టం చేసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తోసిపుచ్చినా వెనకడుగు వేయడం లేదు. తమ నిర్ణయాన్ని మార్చుకోకుంటే టీ20 ప్రపంచకప్‌లో మరో జట్టుకు అవకాశం ఇస్తామని ఐసీసీ స్పష్టం చేసినా పట్టువీడలేదు. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపే ప్రసక్తే లేదని బీసీబీ తేల్చి చెప్పింది.బంగ్లాదేశ్ ప్రభుత్వం, క్రికెటర్లతో చర్చించిన అనంతరం ఐసీసీకి గురువారం తమ నిర్ణయాన్ని



తెలియజేసింది. ప్రపంచకప్‌కు బంగ్లాదేశ్ దాదాపుగా దూరమవడంతో.. ర్యాంకింగ్స్ ఆధారంగా ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌కు అవకాశం లభించనుంది. అయితే ఈ వ్యవహారంపై ఐసీసీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి బంగ్లాదేశ్ దూరమైతే ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. భారీ జరిమానాలతో పాటు ఆర్థిక ఆంక్షలు విధించే ఛాన్స్ ఉంది. మెగా టోర్నీ నుంచి చివరి నిమిషంలో తప్పుకోవడం వల్ల ఐసీసీ నుంచి రావాల్సిన ఆదాయంలో భారీ కోత పడనుంది.టోర్నీలో పాల్గొనే ఫీజు సుమారు రూ.4 కోట్లు బంగ్లాదేశ్ కోల్పోనుంది. ఐసీసీ నుంచి ప్రతి ఏటా అందే రెవెన్యూ షేర్‌లో సుమారు 20 మిలియన్ల అమెరికా డాలర్లలో భారీగా కోత పడే ఛాన్స్ ఉంది. ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించినందుకు అదనపు జరిమానాలు కూడా విధించనున్నారు.టీ20 ప్రపంచకప్ దూరంగా ఉంటే బంగ్లాదేశ్ ర్యాంకింగ్స్ కూడా కోల్పోనుంది. భవిష్యత్తులో ఇతర టోర్నీలకు నేరుగా అర్హత సాధించే అవకాశాలను దెబ్బతీస్తుంది. భవిష్యత్తులో ఐసీసీ టోర్నీలకు ఆతిథ్యం ఇచ్చే అవకాశాలను కూడా బంగ్లాదేశ్ కోల్పోయే ప్రమాదం ఉంది. భద్రతా కారణాలు కాకుండా రాజకీయ కారణాలతో టోర్నీకి దూరమైందని ఐసీసీ భావిస్తే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుపై తాత్కలికంగా నిషేధం కూడా విధించే అధికారం కూడా ఉంది.గతంలో ఐసీసీ టోర్నీలను ఏ జట్లు ఇలా బహిష్కరించలేదు. కాకపోతే టోర్నీల్లో కొన్ని మ్యాచ్‌లను బహిష్కరించాయి. దాంతో ఈ మ్యాచ్ పాయింట్స్ కోల్పోయాయి. 2009 టీ20 ప్రపంచకప్ నుంచి ఐసీసీ సూచనలతో జింబాబ్వే తప్పుకుంది. ఆ జట్టుకు బ్రిటన్ ప్రభుత్వం వీసాలు ఇచ్చేందుకు నిరాకరించింది. ఐసీసీ సూచనలతోనే తప్పుకోవడం ఆ జట్టుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ ఐసీసీ సూచనలను బేఖతరు చేస్తున్న బంగ్లాపై కఠిన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది.

# భారత్‌లో ఆడం.. తీరు మార్చుకోని బంగ్లాదేశ

## ఐసీసీది ద్వంద్వ వైఖరి అంటూ విమర్శలు

## ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీలేదన్న బీసీబీ

ఢాకా: రానున్న టీ20 ప్రపంచకప్‌ను భారత్‌లో ఆడకుంటే వేటు తప్పదని ఐసీసీ హెచ్చరించినా బంగ్లాదేశ్ మాత్రం పట్టు వీడలేదు. ఐసీసీ ఇచ్చిన 24 గంటల అల్టిమేటాన్ని, మరో దేశంతో భర్తీచేస్తామన్న హెచ్చరికనూ ఆ దేశం లెక్కచేయలేదు. తాము మొదట్నుంచి చెబుతున్నట్టుగానే భారత్‌లో తమ ఆటగాళ్లకు భద్రత లేదని, ఆ దేశంలో ప్రపంచకప్ ఆడే ప్రసక్తే లేదని బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. అయితే తాము ఇంకా నమ్మకం కోల్పోలేదని, ఐసీసీ తమకు న్యాయం చేస్తుందన్న విశ్వాసం ఉందని బంగ్లాదేశ్ స్పోర్ట్స్ అడ్వైజర్ అసిఫ్ నజ్రుల్ తెలిపారు.ఐసీసీ అల్టిమేటం నేపథ్యంలో నజ్రుల్.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం, సీఈవో నిజాముద్దీన్‌తో సమావేశం అయ్యారు. మీటింగ్ తర్వాత నజ్రుల్ మాట్లాడుతూ.. 'మేం ప్రపంచకప్ ఆడాలనే అనుకున్నాం. మా క్రికెటర్లు అందుకు పూర్తిస్థాయిలో సంసిద్ధమయ్యారు. వారు కఠోర శ్రమతో టోర్నీకి అర్హత సాధించారు. కానీ భారత్‌లో మా జట్టు భద్రత విషయంలో రాజీపడేది లేదు. భద్రత గురించి ఐసీసీ ఏమి చెప్పినా అది ఒక దేశం కాదని మనం అర్థం చేసుకోవాలి. అది చెప్పేదానిపై మేం పూర్తిస్థాయిలో సంతృప్తి చెందలేదు. మా ఆటగాళ్ల



భద్రతకు ముప్పు ఉందనేది వాస్తవం.ఐపీఎల్‌లో ఒక జట్టుకు ఆడాల్సి ఉన్న ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఆ దేశ అతివాదుల బెదిరింపులకు తలొగ్గిన బీసీసీఐ.. అతడిని టోర్నీ నుంచి తప్పించింది. ఈ విషయంలో బీసీసీఐ, భారత ప్రభుత్వం మమ్మల్ని ఒప్పించలేకపోయింది. ముస్తాఫిజుర్ వ్యవహారంపై వాళ్లు మాకు క్షమాపణ చెప్పలేదు. అందుకే మా విధానం (భారత్‌లో ప్రపంచకప్ ఆడకపోవడం)లో ఎటువంటి మార్పూ లేదు. ఇది మా ప్రభుత్వం నిర్ణయం. ఇదే విషయాన్ని మా ఆటగాళ్లతోనూ చెప్పాం. వారు దీనిని అర్థం చేసుకున్నారు' అని తెలిపాడు.ఇక టోర్నీలో తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలన్న ప్రతిపాదనను ఐసీసీ తిరస్కరించడంపైనా బంగ్లా మండిపడింది. ఈ విషయంలో ఐసీసీ ద్వంద్వ వైఖరిని అనుసరిస్తుందని ఆరోపించింది. ఇదే విషయమై బీసీబీ అధ్యక్షుడు అమినుల్ మాట్లాడుతూ.. 'ఐసీసీ మాకు 1996, 2003 ఉదంతాలను వల్లివేస్తున్నది. కానీ నిరుడు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమివ్వగా భారత్ అక్కడికి వెళ్లమంటే ఆ దేశ మ్యాచ్‌లను యూఏఈకి తరలించలేదా? ఆ జట్టు మ్యాచ్‌లన్నీ అక్కడ జరిగింది వాస్తవం కాదా? అందరూ శ్రీలంకను సహా ఆతిథ్య దేశమని అంటున్నారు.కానీ నిజానికి వాళ్లు కో-హోస్ట్‌లు కాదు. హైబ్రిడ్ మోడల్ (పాకిస్థాన్ మ్యాచ్‌ల కోసం)లో అది ఒక భాగం మాత్రమే. మా ప్రభుత్వం భారత్‌లో ఆడేందుకు అనుమతి నిరాకరించినప్పట్నుంచీ మేం శ్రీలంకలో ఆడేందుకు ఐసీసీకి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ వాళ్లు మా అభ్యర్థనను పట్టించుకోవడం లేదు' అని అన్నాడు.ఈ టోర్నీని భారత్‌లో ఆడకుంటే బహిష్కరణ వేటు వేస్తామన్న అంశంపై అమినుల్ స్పందిస్తూ.. 'మా జట్టును చూసి గర్విస్తున్నాం. మా దేశంలో సుమారు 20 కోట్ల మంది క్రికెట్ అభిమానులున్నారు. ఇంతమంది టీ20 ప్రపంచకప్‌ను చూడకుంటే అది ప్రపంచ క్రికెట్‌కు, ఆతిథ్య దేశానికి, ఐసీసీకే తీరని నష్టం. క్రికెట్‌ను 2028 ఒలింపిక్స్‌లో చేర్చారు. భారత్ కామన్వెల్త్, ఒలింపిక్స్ క్రీడల నిర్వహణ కోసం బిడ్ వేస్తున్నది. కానీ క్రికెట్‌ను ప్రేమించే బంగ్లాదేశ్ వంటి దేశాన్ని ప్రపంచకప్‌లో ఆడించకపోవడం వారి వైఫల్యం' అని చెప్పాడు.బంగ్లా నిర్ణయం నేపథ్యంలో ఐసీసీ ఏం చేయనుందనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్‌కు రాకుంటే ఆ దేశంపై వేటు వేసి స్కాట్లాండ్‌తో ఆడిస్తామని హెచ్చరించినా బంగ్లా పద్ధతి మార్చుకోలేదు. ఇప్పటికే మంగళవారం ఐసీసీ శాశ్వత సభ్య దేశాలతో కీలక సమావేశం ఏర్పాటుచేయగా 16కు గాను 14 దేశాలు బంగ్లాకు వ్యతిరేకంగా ఓటువేసిన విషయం తెలిసిందే.తాజా పరిణామంతో ఐసీసీ అదే నిర్ణయానికి కట్టుబడి ఉంటుందా? లేదా? పునరాలోచనలో పడుతుందా? అనేది ఆసక్తికరం. గ్రూప్ స్వాపింగ్ (గ్రూప్-సీలో ఉన్న బంగ్లాదేశ్.. 'బీ'లో ఉన్న ఐర్లాండ్‌తో)కు ఐర్లాండ్ ఒప్పుకోకపోవడం ఐసీసీకి తలనొప్పిగా మారింది.

# అభిషేక్ శర్మ విధ్వంసం సృష్టిస్తున్నాడు: మాజీ క్రికెటర్



టీం ఇండియా యువ సంచలనం అభిషేక్ శర్మ టి-20 ఫార్మాట్‌లో అదరగొడుతున్నాడు. ప్రస్తుతం ఈ ఫార్మాట్‌లో నెం.1 ర్యాంకులో ఉన్న అభిషేక్.. నాగ్‌పూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టి-20లో చెలరేగిపోయాడు. 35 బంతుల్లో 84 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సందర్భంగా అభిషేక్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ కూడా అభిషేక్‌ని ప్రశంసిచారు.'టి20ల్లో అభిషేక్ విధ్వంసం సృష్టిస్తున్నాడు. అయితే.. ప్రతి బాల్‌ను సిక్స్ బాదాలని చూడటం లేదు. తెలివైన క్రికెట్ ఆడుతున్నాడు. తన ఎత్తును సద్వినియోగం చేసుకొని బంతిని బౌండరీ అవతలకు తరలిస్తున్నాడు. ఇతర భారత క్రికెటర్లకు, అతడికి చాలా వ్యత్యాసం ఉంది. అభిషేక్ హాఫ్ సెంచరీ చేస్తే.. ఆ మ్యాచ్‌లో తప్పకుండా టీం ఇండియా విజయం సాధిస్తుంది. భఆరత జట్టు కూడా 200 పరుగులు చేస్తుంది. టి-20 ఫార్మాట్‌లో టీం ఇండియా బ్యాటింగ్ లైనప్ బాగుంది. టాప్ ఆర్డర్‌లో ప్రతి ఒక్కరూ పరుగులు రాబట్టగలరు" అని శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నారు.


# పట్టించుకోని సెలెక్టర్లు.. డబుల్ సెంచరీ బాదిన సర్ఫరాజ్ ఖాన్!



టీమిండియా బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి దుమ్మురేపాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నా..భారత సెలెక్టర్లు పట్టించుకోపోయినా.. ఏ మాత్రం నిరాశ చెందని సర్ఫరాజ్ తన బ్యాటింగ్‌తోనే ప్రశ్నలు సంధించాడు. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2025-26 రెండో దశ టోర్నీ తొలి మ్యాచ్‌లోనే విధ్వంసకర డబుల్ సెంచరీతో చెలరేగాడు. ఈ టోర్నీలో ముంబైకి ప్రాతినిథ్యం వహిస్తున్న సర్ఫరాజ్ ఖాన్.. హైదరాబాద్‌తో శుక్రవారం ప్రారంభమైన మ్యాచ్‌లో 206 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించాడు.219 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్స్‌లతో 227 పరుగులు చేశాడు. ఈ సీజన్ రంజీ ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్‌కు ఇదే తొలి శతకం కాగా.. ఓవరాల్‌గా 17వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. అతనికి ఇది ఐదో డబుల్ సెంచరీ. ఈ విధ్వంసకర డబుల్ సెంచరీతో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 5వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. 2019-20 సీజన్ తర్వాత అత్యధిక ఫస్ట్ క్లాస్ సెంచరీలు బాదిన మూడో బ్యాటర్‌గా సర్ఫరాజ్ ఖాన్ నిలిచాడు. అనుస్టప్ ముజుందార్, అమన్‌దీప్ ఖారేలు మాత్రమే అతని కంటే ఎక్కువ సెంచరీలు సాధించారు.ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ తరపున బరిలోకి దిగిన భారత పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను కూడా సర్ఫరాజ్ ఖాన్ చితక్కొట్టాడు. అతని బౌలింగ్‌లో 39 బంతులాడి 45 పరుగులు చేశాడు. సర్ఫరాజ్ ఖాన్ ధాటికి ఈ మ్యాచ్‌లో ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 560 పరుగుల భారీ స్కోర్ చేసింది. సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు ముంబై కెప్టెన్ సిద్దేష్ లాడ్(179 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 104) సెంచరీతో చెలరేగాడు.సువేద్ పర్కార్(98 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 75) హాఫ్ సెంచరీతో రాణించాడు. హైదరాబాద్ బౌలర్లలో రక్షణ్ రెడ్డి(4/107) నాలుగు వికెట్లు తీయగా.. రోహిత్ రాయుడు(2/123) రెండు వికెట్లు తీసాడు. మహమ్మద్ సిరాజ్, నితిన్ సాయి యాదవ్, కొడిమెలా హిమతేజ తలో వికెట్ తీసారు. సర్ఫరాజ్ ధాటికి హైదరాబాద్ బౌలర్లు ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు.ఇటీవల ముగిసిన విజయ్ హజారే ట్రోఫీలో కూడా సర్ఫరాజ్ ఖాన్ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ బాదాడు. బరోడాతో జరిగిన మ్యాచ్‌లో 16 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ టోర్నీలో ముంబై తరపున 6 ఇన్నింగ్స్‌లు ఆడి 303 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయినా సర్ఫరాజ్ ఖాన్‌కు భారత జట్టులో చోటు దక్కలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అవకాశం లేకపోతే.. కనీసం టెస్ట్ క్రికెట్‌లోనైనా ఎంపిక చేయాలని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# న్యూజిలాండ్‌కు బిగ్ షాక్.. స్టార్ ప్లేయర్ దూరం!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు న్యూజిలాండ్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ ఆడమ్ మిల్నే గాయంతో మెగా టోర్నీకి దూరమయ్యాడు. సౌతాఫ్రికా వేదికగా జరుగుతున్న ఎం20 లీగ్ టోర్నీలో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆడమ్ మిల్నే.. బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు. అతని కండరాలు పట్టేయగా.. స్కానింగ్‌లో తీవ్ర గాయంగా తేలింది. దాంతో అతను టీ20 ప్రపంచకప్ టోర్నీకి దూరమయ్యాడు.ఆడమ్ మిల్నే స్థానంలో 31 ఏళ్ల కైల్ జెమీసన్ జట్టులోకి వచ్చాడు. జెమీసన్ ఇప్పటికే భారత్‌తో ఐదు టీ20ల సిరీస్ ఆడుతున్నాడు. టీ20 ప్రపంచకప్ జట్టు రిజర్వ్ ప్లేయర్‌గా ఉన్నాడు. ఆడమ్ మిల్నే గాయంపై న్యూజిలాండ్ హెడ్ కోచ్ రాబ్ వాల్టర్స్ మీడియాతో మాట్లాడాడు.'ఆడమ్ మిల్నే ప్రపంచకప్ కోసం సిద్దమయ్యాడు. గాయం కారణంగా చివరి నిమిషంలో అతను వైదొలగడం జట్టుకు నిరాశ కలిగించింది. అతను త్వరగా కోలుకోవాలని మేం కోరుకుంటున్నాం. కైల్ జెమీసన్ ఇప్పటికే భారత్‌లో జట్టుతో ఉండటం మాకు మంచి విషయం. అతను జట్టు పేస్ బౌలింగ్‌కు అదనపు బలాన్ని జోడిస్తాడు.'అని రాబ్ వాల్టర్స్ చెప్పుకొచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా న్యూజిలాండ్ జట్టు ఫిబ్రవరి 6న ముంబై వేదికగా అమెరికాతో తొలి వామప్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 8న చెన్నైలో జరిగే తమ తొలి లీగ్ మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్‌తో తలపడనుంది. ఆ తర్వాత వారు ఫిబ్రవరి 10న అహ్మదాబాద్ స్టేడియంలో యూఏఈతో ఆడనుంది. ఫిబ్రవరి 15న సౌతాఫ్రికాతో , ఫిబ్రవరి 17న తమ చివరి లీగ్ మ్యాచ్‌లో కెనడాతో తలపడుతారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024లో న్యూజిలాండ్ నిరాశపరిచింది. లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఈ క్రమంలో ఆ జట్టు ఈసారి సెమీఫైనల్‌కు చేరుకోవాలనే లక్ష్యంతో ఉంది.మెగా టోర్నీకి ముందు న్యూజిలాండ్‌తో భారత్‌తో ఐదు టీ20ల సిరీస్ ఆడుతోంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో 48 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.





# రీమేక్ లకు అతడు అందుకే దూరం!



: రీమేక్ లను తెరకెక్కించడం కొంత మంది దర్శకులకు ఎంత మాత్రం ఇష్ట ఉండదు.స్ట్రెయిట్ కథలకు వచ్చినంత గుర్తింపు ఇతర రీమేక్ కథలకు పెద్దగా రాదు. ఒకవేళ సాహసించి చేసినా ఫలితాలు తేడా అయ్యే సరికి నెట్టింట ట్రోలింగ్ తప్పదు. కొంత కాలంగా టాలీవుడ్ కి రీమేక్ లు కూడా పెద్దగా కలిసి రాలేదు. దీంతో రీమేక్ లు కూడా తగ్గాయి. రీమేక్స్ లో దర్శకులు సహా పాత్రలు ఫెయిలవుతున్నాయి. హీరోలు కూడా రీమేక్స్ కు ఛాన్స్ తీసుకుంటు న్నారంటే కారణం నచ్చిన కథలు రాకపోవడంతోనే రిస్క్ తీసుకుంటున్నారు. ఇటీవలే హిట్ మెషిన్ అనీల్ రావిపూడికి ఓ స్టార్ హీరోతో రీమేక్ ఆఫర్ వచ్చినా? తానే ముందుకెళ్లలేదు. శర్వా ఓ సారి ఆవివరాల్లోకి వెళ్తే కోలీవుడ్ స్టార్ దళపతి హీరోగా నటించిన 'జన నాయగన్' అనీల్ రావిపూడి తెరకెక్కించిన 'భగవంత్ కేసరి'కి రీమేక్ రూపం. ఆ సినిమా కథ సహా సక్సెస్ చూసిన విజయ్ తమిళ్ లో హెచ్. వినోధ్ తో చేతులు కలిపి రీమేక్ చేసాడు. అయితే తొలుత ఈ అవకాశం అనీల్ కే వచ్చింది. విజయ్ అనీల్ నే డైరెక్టర్ చేయమన్నాడు. అంత పెద్ద హీరో అడిగిన తర్వాత డైరెక్టర్ కాదనడానికి అవకాశాలు తక్కువగా ఉంటాయి. కానీ అనీల్ మాత్రం సున్నితంగా ఆ అవకాశాన్ని తిరస్కరించాడు. అందుకు గల కారణాలు మాత్రం రివీల్ చేయలేదు.37 ఏళ్ల క్రితం షూటింగ్ పూర్తి, ఇప్పుడు రిలీజ్? తాజాగా ఆ కారణం ఏంటన్నది బయటకొచ్చింది. రీమేక్ లే తగ్గిపోతున్న రోజుల్లో వేరే భాషల్లో తన సినిమాలు రీమేక్ అవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేసాడు అనీల్. కానీ ఆ చిత్రాల్ని తననే డైరెక్ట్ చేయమంటే మాత్రం చేయన నేసాడు. ఎందుకంటే ఒకసారి చెప్పిన కథను మళ్లీ చెప్పడం అంటే ఒకే ఇంట్లో మళ్లీ మళ్లీ తిరుగుతున్నట్లు అనిపి స్తుందన్నాడు. కొందరు 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్ ని ఊహిస్తున్నారు. కానీ ప్రస్తుతానికైతే అలాంటి ఆలోచనలు లేవన్నారు. భవిష్యత్ లో ఏమవుతుందో చెప్పలేం అన్నాడు. అలాగే తాను తీసే సినిమాలు ఎంటర్ టైనర్లు కావడంతో పాన్ ఇండియా చిత్రాల్లా ఒకేసారి నాలుగైదు భాషల్లో తీయడం సాధ్యం కాదన్నారు. ఎందుంకటే ప్రాంతాన్ని బట్టి కామెడీ మారిపోతుందన్నారు. అలా కామెడీ ట్రాక్ మార్చడం అంటే ఆమామాషీ కాదు. కాబట్టి అనీల్ కథలు రీమేక్ ఛాన్స్ తీసుకొచ్చు. కానీ పాన్ ఇండియా అటెంప్ట్ లు అన్నవి వర్కౌట్ అవ్వవు. అనీల్ సినిమాలు పాన్ ఇండియాలో రిలీజ్ చేసినా? వర్కౌట్ అవ్వవు. రీజనల్ మార్కెట్ ని ఆధారంగా అనీల్ రాసిన కథలు పాన్ ఇండియాకి కనెక్ట్ కావు. యూనివర్సల్ కాన్సెప్ట్ లు మాత్రమే పాన్ ఇండియాలో వర్కౌట్ అవుతాయి. వీటి మేకింగ్ కూడా ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. అనీల్ పాన్ ఇండియా సినిమా తీయాలంటే? అతడి స్టోరీలతో పాటు మేకింగ్ విధానం కూడా మారాల్సిందే.

# ఫ్రైడే నుంచి చూడండి.. మేమేంటో చూపిస్తాం: శర్వా

టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్.. రీసెంట్ గా నారీ నారీ నడుమ మురారి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందిన ఆ సినిమా సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో విడుదలైంది. ముందు రోజు ప్రీమియర్స్ కూడా పడ్డాయి. అయితే అప్పటి నుంచే సినిమాపై పాజిటివ్ టాక్.. ఆడియన్స్ లో స్ప్రెడ్ అయింది. సంక్రాంతి బరిలో చివరగా బరిలోకి దిగినప్పటికీ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. థియేటర్స్ లో ఓ రేంజ్ లో నవ్వులు పంచుతోంది. చాలా చోట్ల విజిల్స్, చప్పట్లతో ప్రేక్షకులు సినిమాను ఫుల్ గా ఎంజాయ్ చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. తక్కువ థియేటర్లతో విడుదలైనప్పటికీ, మొదటి రోజు నుంచే పాజిటివ్ మౌత్ టాక్ రావడంతో షోలు హౌస్ ఫుల్ గా నడుస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు సినిమాను విపరీతంగా ఆదరిస్తుండటంతో సంక్రాంతి విన్నర్ అంటూ మేకర్స్ ఇప్పటికే పలుమార్లు అనౌన్స్ చేశారు. తాజాగా సంక్రాంతి విన్నర్ బ్లాక్ బస్టర్ మీట్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సినిమా విషయంలో శర్వానంద్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. "గుర్తుపెట్టుకోండి.. మళ్లీ చెబుతున్నా.. ఈ సినిమా ఇక్కడితో ఆగేది కాదు.. ఇంకో నాలుగు వారాలు ఆడుతుంది. నా మాట రాసిపెట్టుకోండి. నాలుగు వారాలు కచ్చితంగా ఆడుతుంది. ఇప్పటి నుంచి టాక్ స్టార్ట్ అయింది. థియేటర్స్ పెంచాం. మొన్నటి వరకు థియేటర్స్ కంప్లైంట్ అన్నారు. ఇప్పుడు అది కూడా లేదు. ఈ ఫ్రైడే నుంచి చూడండి.. మేమెంటో చూపిస్తాం" అంటూ సవాల్ విసిరారు. అయితే ప్రేక్షకుల నుంచి వస్తున్న డిమాండ్ దృష్టిలో పెట్టుకుని.. సెకెండ్ వీక్ లో మరిన్ని థియేటర్లలో




సినిమా విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పటికే కొన్ని సెంటర్లలో ఎక్స్ ట్రా స్క్రీన్లు పెంచగా, మరికొన్ని ప్రాంతాల్లో కొత్త థియేటర్లలో కూడా షోలు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఆ విషయాన్ని శర్వానంద్.. స్పెషల్ ఈవెంట్ లో వెల్లడించారు. ఇక సినిమా విషయానికొస్తే.. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన నారీ నారీ నడుమ మురారిలో హీరోయిన్లుగా సంయుక్త మేనన్, సాక్షి వైద్య నటించారు. సీనియర్ నటుడు నరేష్ కీలక పాత్ర పోషించారు. సంపత్ రాజ్, వెన్నెల కిషోర్, సత్య తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. ముఖ్యంగా మూవీకి ఫ్యామిలీ స్టోరీ, కామెడీ, టైమింగ్, మ్యూజిక్, టెక్నికల్ వాల్యూస్ సహా అన్నీ ప్రధాన బలంగా నిలిచాయి. అదే సమయంలో ఇప్పటికే మూవీ అన్ని చోట్ల బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకుందని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# సూపర్‌స్టార్ మూవీ... 37 ఏళ్ల క్రితం షూటింగ్ పూర్తి, ఇప్పుడు రిలీజ్?

సినిమా ఇండస్ట్రీలో ప్రతి ఏడాది వందలాది సినిమాలు ప్రారంభం అవుతాయి. అయితే ప్రారంభం అయిన ప్రతి సినిమా వెండితెర వరకు వస్తుంది అనే నమ్మకం లేదు. కొన్ని సినిమాలు స్క్రిప్ట్ దశలో ఆగిపోతే, కొన్ని సినిమాలు షూటింగ్ ప్రారంభం అయిన తర్వాత ఆగి పోతాయి, కొన్ని సినిమాలు షూటింగ్ పూర్తి చేసిన తర్వాత ఆగి పోయాయి. కొన్ని ఏకంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తి చేసుకున్న తర్వాత ఆగి పోవడం మనం చూస్తూ ఉంటాం. ఇలా ఆగి పోవడంకు చాలానే కారణాలు ఉంటాయి. స్క్రిప్ట్ సెట్ కాకపోవడంతో కొన్ని సినిమాలు ఆగి పోతే, కొన్ని సినిమాలు షూటింగ్ దశలో విభేదాల కారణంగా ఆగి పోతాయి, షూటింగ్ మొదలు పెట్టిన తర్వాత ఇది వర్కౌట్ కాకపోవచ్చు అని వదిలి పెట్టిన సినిమాలు కొన్ని ఉంటాయి. కొన్ని సినిమాలు చివరి నిమిషంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ల్యాబ్ కే పరిమితం అయినవి ఉంటాయి. కానీ ఒక సినిమా ఒక నెల లేదా రెండు నెలలు లేదా రెండు మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఆలస్యం కావడం మనం అరుదుగా చూస్తూ ఉంటాం. కానీ రజనీకాంత్ మూవీ 37 ఏళ్ల ఆలస్యంగా రాబోతుంది.హమ్ మే షా హెన్ షా కౌన్ సినిమా రిలీజ్... 1989లో రజనీకాంత్, శత్రఘ్న సిన్హా హీరోలుగా హేమా మాలిని ముఖ్య పాత్రలో రూపొందిన హిందీ చిత్రం 'హమ్ మే షా హెన్ షా కౌన్'. ఈ సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేశారని, విడుదలకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా కూడా మేకర్స్ నుంచి అప్పట్లో ప్రకటన వచ్చింది. ఇద్దరు పెద్ద స్టార్స్ కాంబో మూవీ కావడంతో తమిళ్ లో డబ్బ్ చేసేందుకు సైతం నిర్మాతలు ఆసక్తి చూపించారు. కానీ సినిమా నిర్మాణానంతర కార్యక్రమాలు చివరి దశలో ఉన్న సమయంలో కొన్ని కారణాల వల్ల ప్రాజెక్ట్ ను పక్కన పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సినిమా ను మళ్లీ తీసుకు వచ్చేందుకు చేసే ప్రయత్నాలు అన్నీ కూడా విఫలం అవుతూ వచ్చాయి. నిర్మాత, దర్శకుడు చనిపోవడం, ఇంకా ఇతర వ్యక్తిగత, ఆర్థిక కారణాల వల్ల సినిమాను నిర్మాణ సంస్థ ముందుకు తీసుకు వెళ్లలేక పోయింది. దాంతో ఇన్నాళ్లు సినిమా విడుదల అవుతుంది అనే నమ్మకం ఏ ఒక్కరిలోనూ లేదు. ఏఐ టెక్నాలజీతో రాబోతున్న సూపర్ స్టార్ మూవీ సినిమా గురించి దాదాపు అందరూ మరిచి పోయారు. ఆ సినిమాకు వర్క్ చేసిన వారిలో



చాలా మంది చనిపోయారు. మిగిలిన వారు సైతం అదంటూ ఒక సినిమా ఉందా అనే విషయాన్ని కూడా మర్చి పోయారు. మొత్తానికి సినిమా గురించి మొత్తానికి మొత్తం అంతా మరిచి పోతున్న సమయంలో అనూహ్యంగా సినిమా విడుదల ప్రకటన రావడం చర్చనీయాంశంగా మారింది. పైగా సినిమాకు ఏఐ టెక్నాలజీని అద్ది మరీ విడుదల చేయడం కోసం నిర్మాతలు ఏర్పాటు చేస్తున్నట్లు బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇప్పటికే రీల్ లో ఉన్న సినిమా ను డిజిటల్ ఫార్మట్ లోకి కన్వర్షన్ జరిగిందని, సౌండ్ ఇతర విషయాల పట్ల మరింత శ్రద్ధ తీసుకుంటూ, హీరోల ఇద్దరిని కూడా చాలా స్పెషల్ కేర్ తో చూపించే విధంగా ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. రజనీకాంత్, శత్రఘ్నసిన్హా హీరోలుగా.. గతంలో ఈ సినిమాకు అసోసియేట్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరించిన షబానా, అస్లాం మిర్జా లు ముందుకు వచ్చి విడుదలకు ప్లాన్ చేస్తున్నారట. గతంతో పోల్చితే ఇప్పుడు ఎక్కువ ఖర్చు చేసి సినిమాను విడుదలకు రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో వైపు రజనీకాంత్, శత్రఘ్న సిన్హా, హేమా మాలిని నుంచి ఎలాంటి లీగల్ ఇష్యూ లేకుండా, మ్యూజిక్ విషయంలోనూ ఎలాంటి కాపీ రైట్ లేకుండా లీగల్ చర్చలు జరుగుతున్నాయి. ఈ సినిమా విడుదల అయితే కచ్చితంగా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడం ఖాయం. సూపర్ స్టార్ రజనీకాంత్ కి ఈ సినిమా ఈ తరం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించడం ఖాయం అనే అభిప్రాయంను సినీ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. 37 తీసుకు వస్తామని నమ్మకంగా చెబుతున్నారు.



# కర్లీ కళ్యాణి అందాలు చూశారా?

ప్రముఖ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో.. అందంతో.. అందరినీ ఆకర్షించే ఈ ముద్దుగుమ్మ.. తన కర్లీ జుట్టుతో కూడా అభిమానులను మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. ఇకపోతే తన కర్లీ హెయిర్ తో ఎప్పటికప్పుడు ఆకట్టుకునే ఈమె.. తాజాగా వీటిని ప్రధానంగా చేసుకొని ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు పంచుకుంది. అందమైన కర్లీ జుట్టును కలిగివున్న అనుపమ పరమేశ్వరన్ వైట్ డ్రెస్ ధరించి తన అందాలతో ఆకట్టుకుంది. కాటుక కళ్ళతో అభిమానులను మాయ చేస్తున్న ఈమె.. ఈ ఫోటోలను షేర్ చేస్తూ కర్లీ కళ్యాణి అంటూ క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో కర్లీ కళ్యాణి అందానికి ఎవరైనా దాసోహం అవ్వాల్సిందే అంటూ కామెంట్లు చేస్తున్నారు నెటిజన్స్. ప్రస్తుతం అనుపమ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అనుపమ విషయానికి వస్తే.. తెలుగు, తమిళ, మలయాళం సినిమాలలో నటిస్తూ తనకంటూ ఒక మంచి ఇమేజ్ అందుకుంది. తొలి చిత్రం 'ప్రేమమ్' ద్వారా మలయాళం ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఇందులో మేరీ జార్జ్ అనే పాత్రలో నటించి ఆకట్టుకుంది. ఆ తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో నితిన్ – సమంత జంటగా నటించిన 'అ ఆ' అనే సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించి , తన నటనతో డైలాగ్స్ తో అందరి దృష్టిలో పడింది ఈ ముద్దుగుమ్మ. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈమె మాతృభాష మలయాళం అయినప్పటికీ.. తన తొలి తెలుగు సినిమా అ ఆ కోసం సొంతంగా తెలుగులో డబ్బింగ్ చెప్పుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా వచ్చిన ఫ్యామిలీ



ఎంటర్టైన్మెంట్ చిత్రం 'శతమానం భవతి' సినిమాలో నిత్య పాత్రతో మరింత పేరు సొంతం చేసుకుంది. తెలుగులోనే కాకుండా తమిళ్లో ధనుష్ హీరోగా నటించిన తమిళ సినిమా 'కోడి' లో నటించి తొలిసారి తమిళ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. అలా వరుస చిత్రాలలో నటిస్తూ భారీ పాపులారిటీ అందుకున్న అనుపమ పరమేశ్వరన్ కి 2025 సంవత్సరం భారీగా కలిసి వచ్చింది అని చెప్పాలి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన 'కిష్కింధపురి' సినిమాలో దెయ్యం పాత్రలో అందరిని బెదరగొట్టేసింది. ఆ తర్వాత వచ్చిన ' పరదా' లేడీ ఓరియంటెడ్ మూవీ.. ఒక వర్గం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది అనే చెప్పాలి. ఇక ఆ తర్వాత 'బైసన్' అనే సినిమాలో నటించి, మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**